## విలేకరులు కావలెను

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

ప్రశ్నించడం అందరి హక్కు...

# పెన్ సత్తా

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 258 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శనివారం 7 ఫిబ్రవరి 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool



# పాక్‌లో మారణహోమం

**•ఇస్లామాబాద్‌లో మసీదు వద్ద ఆత్మాహుతి దాడి •31 మంది దుర్మరణం**

ఇస్లామాబాద్: పాకిస్థాన్ మరోసారి రక్తసిక్తమైంది. ఆ దేశ రాజధాని ఇస్లామాబాద్‌లో ఓ మసీదు లక్ష్యంగా శుక్రవారం ఆత్మాహుతి దాడి చోటుచేసుకుంది. ఈ ఘటనలో 31 మంది మృత్యువాతపడ్డారు. 169 మంది గాయపడ్డారు. ఇస్లామాబాద్‌లోని తర్లాయీ ప్రాంతంలో ఖదీజతుల్ కుబ్రా అనే షియా మసీదు ఉంది. పోలీసులు, పలువురు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం- శుక్రవారం ప్రార్థనలు జరుగుతుండగా ఆ మసీదు వద్దకు ఓ ఆత్మాహుతి బాంబర్ వచ్చాడు. అతణ్ని గేటు వద్దే భద్రతాసిబ్బంది ఆపగా, తనను తాను పేల్చేసుకున్నాడు. పేలుడు తీవ్రతకు పలువురి అవయవాలు తెగిపడ్డాయి. మృతదేహాలు చెల్లాచెదురుగా ఎగిరిపడ్డాయి. పోలీసులు, ఇతర సిబ్బంది అక్కడికి చేరుకొని.. గాయపడ్డవారిని ఆసుపత్రులకు తరలించారు. ఆత్మాహుతి బాంబర్ తొలుత కాల్పులు జరిపి, తర్వాత తనను తాను పేల్చేసుకున్నాడని మరో ప్రత్యక్ష సాక్షి తెలపడం గమనార్హం. తమ ప్రమేయం లేదన్న టీటీపీ: ఆత్మాహుతి దాడి తమ పనేనని ఇప్పటివరకూ ఉగ్రవాద సంస్థలేవీ ప్రకటించలేదు. ఆత్మాహుతి బాంబర్ విదేశీయుడని పోలీసువర్గాలు చెబుతున్నాయి. అతడికి తెహ్రీక్-ఎ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ)తో సంబంధాలున్నట్లు అనుమానిస్తున్నాయి. దాడిలో తమ ప్రమేయం లేదని టీటీపీ స్పష్టంచేసింది. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ గురువారం

2






## ఇష్టం లేనప్పుడు చెప్పలేం

- గర్భం కొనసాగించాలని ఎలా అంటాం
- మైనర్ కేసులో సుప్రీం కోర్టు

2

: అవాంఛిత గర్భధారణకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇష్టం లేకుండా గర్భం కొనసాగించాలని ఏ మహిళను ఒత్తిడి చేయలేమని స్పష్టం చేసింది. మైనర్‌గా ఉన్నప్పుడు గర్భవతి అయిన ఓ అమ్మాయి 30 వారాల గర్భాన్ని వైద్యపరంగా తొలగించేందుకు అనుమతినిస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఆమె కేసులో గర్భవిచ్ఛిత్తికి నిరాకరిస్తూ బాంబే హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఆదేశాలను సుప్రీం ధర్మాసనం తాజాగా పక్కనపెట్టింది.

# భూవివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతా

**ఈ ఏడాదంతా ఆ పనిపైనే ఉంటా**

**పాసుపుస్తకాలకు సాంకేతిక భద్రత**

**కర్నూలు జిల్లాలో 'మీభూమి.. మీ హక్కు' సభలో సీఎం చంద్రబాబు**

రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 37.40 లక్షల పట్టాదారు పాసుపుస్తకాలు సిద్ధం చేశాం. వాటిలో 19 లక్షల పుస్తకాలు భూయజమానులకు ఇచ్చాం. ఇంకా 18.40 లక్షల పుస్తకాలను ఏప్రిల్‌లోగా ఇస్తాం. ఈ నెలలో 1,16,870 మందికి పాసు పుస్తకాలు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకోగా, ఇప్పటికే 91,030 మందికి అందించాం. ఈ నెలలో 279 గ్రామాల్లో సభలు నిర్వహిస్తాం. ఇవికాక, 9,500 గ్రామాల్లో సర్వే చేయాలి. ఆ ప్రక్రియ పూర్తయితే 62 లక్షల మందికి కొత్త పట్టాదారు పాసు పుస్తకాలివ్వొచ్చు. సీఎం చంద్రబాబు





ఆంధ్రప్రదేశ్‌ను భూవివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని, ఈ ఏడాది డిసెంబరుకల్లా ఈ ప్రక్రియ పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. రైతుల జీవనాధారమైన భూమికి ఎవరి కారణంగానూ ఇబ్బందులు రాకుండా, పూర్తి భద్రతతో పాసుపుస్తకాలు తయారు చేసినట్లు చెప్పారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కలుగొట్ల గ్రామంలో 'మీ భూమి- మీ హక్కు' పేరుతో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో సీఎం చంద్రబాబు రైతులకు

2



## : మనకెందుకులే అనుకోవద్దు... ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుంది:

ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుందని, హిందూ దేవుళ్లను, ధర్మాన్ని కించపరిచినప్పుడు మౌనంగా ఉండకుండా తమ గళాన్ని వినిపించాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. సగటు హిందువు మనస్తత్వంలో మార్పు రావాలని, భయంతో లేదా సౌలభ్యం కోసం మౌనంగా ఉండే ధోరణిని వీడాలని ఆయన సూచించారు. దేవుడిపై భయం, విశ్వాసంపై గౌరవం ఉన్నప్పటికీ, మన ధర్మాన్ని ఎవరైనా దురుద్దేశంతో అపహాస్యం చేసినప్పుడు కేవలం వ్యక్తిగతంగా

2

- హిందూ ధర్మంపై దాడులు జరిగినప్పుడు మౌనం వీడాలని పవన్ పిలుపు
- కేవలం భక్తులుగా కాకుండా ధర్మ సంరక్షకులుగా ఉండాలన్న డిప్యూటీ సీఎం
- కులం, ప్రాంతం వేరైనా మన ధర్మం ఒక్కటేనని వ్యాఖ్య
- మన విశ్వాసాలను కాపాడుకోవడమంటే ఇతర మతాలకు వ్యతిరేకం కాదని స్పష్టీకరణ



## భారీ ఎన్‌కౌంటర్

**•ఏడుగురు మావోయిస్టులు, ఓ కమాండో కానిస్టేబుల్ మృతి**

**•మృతుల్లో మావోయిస్టు పార్టీ వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో కార్యదర్శి పడ్కల్ స్వామి**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపుర్-మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాల సరిహద్దు గడ్చిరోలిలోని అబూజ్‌మడ్ అడవుల్లో గురువారం నుంచి జరిగిన భారీ ఎన్‌కౌంటర్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో కార్యదర్శిగా ఉన్న లోకేటి చందర్‌రావు ఎలియాస్ ప్రభాకర్ ఎలియాస్ పడ్కల్ స్వామి(57) ఉన్నాడు. ఈ ఘటనలో సీ-60 కమాండో కానిస్టేబుల్ దీపక్ చిన్న మదళివి మంద్రా (38) ప్రాణాలు కోల్పోయారు. ఘటన స్థలంలో నలుగురు పురుషులు, ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను బలగాలు స్వాధీనం

2



## జగన్ పరామర్శ యాత్రలకు ఇద్దరు కార్యకర్తలు బలి..

తాడేపల్లి, ఫిబ్రవరి 06: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరామర్శ పేరుతో ఇద్దరి ప్రాణాలను బలి తీసుకున్నారు. మొన్న అంబటి రాంబాబు ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించిన జగన్.. ఇప్పుడు జోగి రమేష్ ని పరామర్శించేందుకు విజయవాడ ఇబ్రహీంపట్నానికి చేరుకున్నారు. అయితే, ఉదయం నుంచీ జగన్ కోసం ఎదురు చూస్తూ ఓ కార్యకర్త, బైక్ స్టంట్ చేస్తూ మరో అభిమాని జగన్ యాత్రలో ప్రాణాలు కోల్పోయారు. తాడేపల్లి లోని తన నివాసం నుంచి

2

# దేవుణ్ని అడ్డం పెట్టుకొని రూ.250 కోట్లు దోచేశారు


**కల్తీ నెయ్యికి బ్రాండ్ అంబాసిడర్లు వైకాపా వాళ్లే**

**టీం-11 తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి**

**తెదేపా కార్యకర్తలకు లోకేశ్ పిలుపు**

"రాష్ట్రంలో టీం-11 ఉంది. కల్తీ మద్యానికి, కల్తీ నెయ్యికి, బాబాయ్ హత్యకు వాళ్లు బ్రాండ్ అంబాసిడర్లు. దేవుడ్ని అడ్డంపెట్టుకుని రూ.250 కోట్లు దోచేశారు. ఇప్పుడు క్లీన్‌చిట్ వచ్చిందంటూ ఆ టీం కెప్టెన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ మహానుభావుడు ఏం చదివారో నాకు అర్థం కాలేదు. ఛార్జిషీట్ ఇంగ్లిష్‌లో ఉంది. అసలు ఆయనకు ఇంగ్లిష్ వచ్చా?" అని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయిలో వైకాపా వాళ్లు చేస్తున్న తప్పుడు ప్రచారాల్ని తిప్పికొట్టాలని పేర్కొన్నారు. అప్పట్లో వైఎస్ వివేకానందరెడ్డిని

2



# ఇష్టం లేకుండా గర్భం కొనసాగించాలని మహిళను ఒత్తిడి చేయలేం

మహారాష్ట్రకు చెందిన ఓ మైనర్ అమ్మాయి.. స్నేహితుడితో సంబంధం కారణంగా కొన్ని నెలల క్రితం గర్భం దాల్చింది. అప్పుడు ఆమె వయసు 17ఏళ్లు కాగా.. ప్రస్తుతం ఆమె వయసు 18 సంవత్సరాల నాలుగు నెలలు. ఇప్పుడు ఆమె 30 వారాల గర్భిణి. ఈ క్రమంలో గర్భవిచ్ఛిత్తి కోసం అమ్మాయి తొలుత బాంబే హైకోర్టును ఆశ్రయించగా.. తొలగింపు నిబంధనల (మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం) ప్రకారం గడువు మించిపోవడంతో కోర్టు అందుకు నిరాకరించింది. అనంతరం ఈ అంశం సుప్రీం కోర్టుకు చేరింది.

ఈ పిటిషన్‌పై జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన సుప్రీం ధర్మాసనం విచారణ చేపట్టింది. గర్భిణీ నిర్ణయానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, ముఖ్యంగా గర్భధారణ కొనసాగింపుపై అయిష్టత వ్యక్తం చేసిన పరిస్థితుల్లో ఆమె స్వేచ్ఛకు వదలివేయాలని సూచించింది. అయితే, ఈ కేసులో పిండం కూడా ఒక ప్రాణమే అయినప్పటికీ.. మరో మార్గం లేదని పేర్కొంది. ఎంటీపీ చట్టం ప్రకారం గడువు ముగిసినప్పటికీ గర్భవిచ్ఛిత్తి జరుగుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయని సుప్రీం ధర్మాసనం గుర్తుచేసింది.

ఇటువంటి సందర్భాల్లో బాధితులు ఎక్కడికి వెళ్తారనే ప్రశ్నను ధర్మాసనం లేవనెత్తింది. నకిలీ, అనధికార వైద్యుల వద్దకు వెళ్తారని.. అది మరింత ప్రమాదకరమని అభిప్రాయపడింది. ఈ కేసులో గర్భవిచ్ఛిత్తికి అనుమతించినా అమ్మాయికి ఎటువంటి ప్రమాదం ఉండదని వైద్యులు ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొన్న ధర్మాసనం తీర్పు వెలువరించింది.

# భారీ ఎన్‌కౌంటర్

-**మొదటిపేజీ తరువాయి**

చేసుకున్నాయి. మృతుల్లో రూ.25 లక్షల రివార్డు ఉన్న ప్రభాకర్‌తోపాటు అనిల్ కొవాచి, కామేశ్ పదం, భజ్నాథ్‌లను గుర్తించారు. మరో ముగ్గురిని గుర్తించే ప్రక్రియ జరుగుతోంది.

**ముగిసిన పద్కల్ స్వామి శకం**

ఎన్‌కౌంటర్‌తో మావోయిస్టు పార్టీలో పద్కల్ స్వామి శకం ముగిసింది. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం ఇస్రోజివాడికి చెందిన పద్కల్ స్వామి 7వ తరగతి వరకు చదివి 1995లో పీపుల్స్‌వార్(ప్రస్తుత మావోయిస్టు)లో చేరారు. భార్య సులోచన ఎలియాస్ నవనీత, కుమారుడు రమేశ్, కుమార్తె లావణ్య సైతం మావోయిస్టుల్లో చేరడంతో పార్టీలో అరుదైన కుటుంబంగా ముద్రపడింది. 2016లో సులోచన అనారోగ్యంతో పార్టీలోనే చనిపోయారు. రమేశ్ ఉద్యమంలోనే గొట్ట బుజ్జి ఎలియాస్ కమలను వివాహం చేసుకోగా ఆమె అరెస్టయింది. లావణ్యనూ పోలీసులు అరెస్ట్ చేశారు. రమేశ్ 2నెలల క్రితం జనగామ పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఆ సమయంలో అజ్ఞాతం వీడేందుకు ససేమిరా అన్న స్వామి తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందారు. అప్పట్లో సంచలనం...: స్వామి 1993 సెప్టెంబరులో నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలం పద్కల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తప్పించుకున్న తీరు అప్పట్లో ఒక సంచలనం. సిర్నాపల్లి దళం సమావేశం ముగించుకొని రాత్రివేళ ఒక ఇంట్లో సేద తీరుతున్న సమయంలో పోలీసులు చుట్టుముట్టడంతో ఇరువైపులా కాల్పులు చోటు చేసుకున్నాయి. ఇద్దరు మహిళా నక్సలైట్లు పోలీసులకు చిక్కారు. డిప్యూటీ కమాండర్ సంజీవ్ హతం కాగా.. ఇంట్లో స్వామితోపాటు గోపి, క్రాంతి మిగిలారు. రాత్రంతా కొనసాగిన కాల్పులు తెల్లవారుజామున ఆగిపోవడంతో పోలీసులు 4గంటల ప్రాంతంలో ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. అప్పుడు మావోయిస్టులు కాల్పులు జరపడంతో ఓ పోలీస్ మరణించాడు. పోలీసుల కాల్పుల్లో గోపికి తీవ్ర గాయాలయ్యాయి. మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో డీఐజీ అక్కడికి చేరుకొని నక్సలైట్లను లొంగిపొమ్మని సూచించారు. క్రాంతి లొంగిపోయేందుకు ఇంటి నుంచి బయటికి వచ్చాడు. గోపీ తనను తాను కాల్చుకొని చనిపోగా.. స్వామి ఇంట్లోనే ఉండిపోయాడు. మరుసటి రోజు రాత్రి 7 గంటల సమయంలో పోలీసులు ఇంటికి నిప్పు పెట్టగా స్వామి తలుపు తెరుచుకొని మెట్ల దగ్గరికి చేరుకున్నాడు. అక్కడ పడి ఉన్న ఏకే-47ను తీసుకొని కాల్పులకు దిగడంతో పోలీసులు వెనక్కి తగ్గగా గోడ దూకి పారిపోయాడు. అదేరోజు రాత్రి ఒక ఇంట్లోకి వెళ్లి దాహం తీర్చుకుని చెత్తకుప్పలో దాక్కొన్నాడు. మూడోరోజు ఉదయం ఓ మహిళ ఆశ్రయం కల్పించడంతో రోజంతా ఆ ఇంట్లోనే ఉండి రాత్రి పారిపోయాడు. అలా తీవ్ర ఉత్కంఠ తర్వాత తప్పించుకోవడంతో అతడి పేరు పద్కల్ స్వామిగా మారిపోయింది.

# భూవివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దుతా

-**మొదటిపేజీ తరువాయి**

పట్టాదారు పాసుపుస్తకాలు అందించారు. అనంతరం సభలో ప్రసంగించారు. వివాదాల్లేని భూ సరిహద్దులు, ప్రతి ఎకరాకూ సాగునీరు, లాభదాయకమైన సేద్యం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. రెవెన్యూ శాఖలో గత ప్రభుత్వం చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దే చర్యల్లో భాగంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామని, మరెన్నో సంస్కరణలు తెచ్చామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో కలిసి సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేశామన్నారు. రాయలసీమ సమగ్ర అభివృద్ధికి తమ ప్రభుత్వం చేపడుతున్న నీటిపారుదల, పారిశ్రామిక, రవాణా ప్రాజెక్టులను చంద్రబాబు వివరించారు.

**రాజముద్రతో పాసు పుస్తకాలిస్తున్నాం**

మీరు కష్టపడి సంపాదించుకున్న, వారసత్వంగా వచ్చిన భూములకు పాసు పుస్తకాలపై జగన్ తన ఫొటోలు వేసుకున్నారని, తాము మాత్రం ట్యాంపరింగ్‌కు వీల్లేకుండా రాజముద్రతో అందిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేశారు. హద్దురాళ్లపై కూడా జగన్ తన ఫొటోలు వేసుకొన్నారని, సర్వే రాళ్లకు రూ.700 కోట్లు తగలేశారని మండిపడ్డారు. 'వైకాపా నాయకులు ప్రైవేటు భూములను వారు అడిగినంత ధరకు అమ్మకపోతే వాటిని 22ఎలో పెట్టించారు. లక్షల ఎకరాలను నిషిద్ధ జాబితాలో చేర్చారు. ల్యాండ్ టైటిలింగ్ చట్టం తెచ్చి, రైతులను కోర్టుల చుట్టూ తిప్పాలని చూశార'ని చంద్రబాబు ధ్వజమెత్తారు.

బ్లాక్‌చైన్ సాంకేతికతతో భద్రంగా రికార్డులు

'మంగళగిరిలోని తెదేపా కార్యాలయానికి నిత్యం వందల మంది ఫిర్యాదుదారులు వస్తున్నారు. వారి సమస్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. గతంలో ఎప్పుడూ చూడనన్ని భూసమస్యలు వస్తున్నాయి. అందుకే భూములపై ఇతరుల కన్ను పడకుండా కట్టుదిట్టమైన భద్రత ఉండేలా రికార్డులు రూపొందిస్తున్నాం. రైతుల సమక్షంలోనే భూసర్వే చేసి, తప్పులకు తావులేకుండా పట్టాదారు పాసుపుస్తకాలు తయారు చేస్తున్నాం. వాటిని ట్యాంపరింగ్‌కు యత్నిస్తే తెలిసిపోతుంది. బాధ్యులపై పీడీ చట్టం ప్రయోగించి, జైళ్లకు పంపిస్తాం. లంచాలు ఇవ్వాల్సిన పనిలేకుండా గ్రామసభల్లో ఫిర్యాదులు స్వీకరిస్తున్నాం. పాసు పుస్తకాలు పొందాక మీ ఫీడ్‌బ్యాక్ తీసుకొని యంత్రాంగంలో జవాబుదారీతనాన్ని పెంచుతున్నామ'ని ముఖ్యమంత్రి వివరించారు.

**రతనాల సీమగా మారుస్తా**

నదుల అనుసంధానం ద్వారా రాయలసీమను రతనాలసీమగా మారుస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. 'రాష్ట్రంలో ఏటా 400 లక్షల మెట్రిక్ టన్నుల పండ్లు ఉత్పత్తి అవుతుంటే, 225 లక్షల మెట్రిక్ టన్నులు రాయలసీమ నుంచే వస్తున్నాయి. దీన్ని 500 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచే బాధ్యత నాది' అని హామీ ఇచ్చారు. '2014-19 మధ్య సాగునీటి ప్రాజెక్టులకు రూ.68 వేల కోట్లు ఖర్చు పెట్టాం. రాయలసీమలో రూ.12 వేల కోట్లు వెచ్చించాం. జగన్ ఐదేళ్లలో కేవలం రూ.2 వేల కోట్లు మాత్రమే ఖర్చుచేశారు. డబ్బులకు కక్కుర్తిపడి అనుమతులు లేకుండా రాయలసీమ లిఫ్ట్ ఎత్తిపోతల చేపట్టారు. తీరా ఎన్జీటీ అభ్యంతరాలతో ఆపేశారు. ఆ విషయం చెప్పకుండా తిరిగి నాపై బురద జల్లేందుకు యత్నిస్తున్నార'ని మండిపడ్డారు. వేదవతి, ఆర్డీఎస్, గుండ్రేవుల ప్రాజెక్టులు పూర్తిచేసి కర్నూలును హరితమయం చేస్తామన్నారు.

**స్వామివారి ప్రతిష్ఠకు మచ్చ తెచ్చే యత్నం**

వైకాపా హయాంలో రసాయనాలతో తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారు చేశారని ముఖ్యమంత్రి ఆరోపించారు. 'కల్తీ ప్రసాదంతో స్వామివారి ప్రతిష్ఠను దెబ్బతీశారు. మరుగుదొడ్లను శుభ్రం చేసేందుకు వినియోగించే రసాయనాలు వాడి లడ్డూలు తయారుచేశారని తెలిసి ఆశ్చర్యపోయా. జంతువుల కొవ్వు కలిపినట్లు ఎన్‌డీడీబీ నివేదిక తేల్చిచెప్పాక కూడా తమకు సిట్ క్లీన్‌చిట్ ఇచ్చిందని వైకాపా నేతలు మాట్లాడుతున్నారు. జగన్ బాబాయ్ మాట్లాడుతూ కల్తీ జరిగినట్లు సిట్ చెప్పిందికానీ, జంతువుల కొవ్వు కలపలేదని అంటున్నారు. తిరుమలలో గతంలో అమ్మిన లడ్డూకు.. ఇప్పుడు ఇస్తున్న లడ్డూకు తేడా చూడండి' అని కోరారు. శ్రీశైలంలోనూ కొంతకాలం కల్తీ నెయ్యినే వినియోగించారని సీఎం ఆరోపించారు. జగన్ విజయవాడ నుంచి గుంటూరుకు ఆరు గంటలపాటు ప్రయాణించి బలప్రదర్శన చేసి, ఆ మార్గంలో వాహనదారులను ఇబ్బందులకు గురిచేశారని, తప్పుడు విధానాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. కొత్త పాసుపుస్తకాల్లో 14 అధునాతన భద్రతా ప్రమాణాలున్నాయని రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. సభలో మంత్రులు టీజీ భరత్, నిమ్మల రామానాయుడు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

**కార్యకర్తలతో భేటీ**

గ్రామసభ తర్వాత సీఎం, తెదేపా అధినేత చంద్రబాబు పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, నాయకుల పనితీరుపై తన వద్ద చిత్రగుప్త లెక్కలున్నాయని, మీరంతా ప్రజలతో మమేకమై పని చేయాలని ఆదేశించారు. ఓ సంస్థ సర్వేలో రాష్ట్రంలో ఎన్డీఏ ఓట్లు మరో 7 శాతం పెరిగినట్లు తేలిందని, వచ్చే ఎన్నికల్లోనూ తిరిగి అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని సూచించారు.

**తాడేపల్లిలో హెలిప్యాడ్ కోసం పొలాన్ని ప్రభుత్వ భూమిగా మార్చేశారు**

తాడేపల్లి ప్యాలెస్ పక్కనున్న భూమిలో జగన్ హెలిప్యాడ్ కట్టుకోవాలని అనుకున్నారు. ఆ భూమి కావాలని యజమానిని అడిగితే ఆయన నిరాకరించారు. అతని వద్ద 1956 నుంచీ రికార్డులు ఉన్నాయి. ఆ స్థలం చుట్టూ ప్రహరీ ఉంది. అలాంటి భూమిని తనకు అమ్మలేదని ఓ రోజు అందులో హెలిప్యాడ్ నిర్మించేశారు. రికార్డుల్లోంచి భూయజమాని పేరు తీసేసి, ప్రభుత్వ భూమిగా మార్చేశారు. తర్వాత దాన్ని జగన్ తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు. ఆ భూయజమాని చెప్పిన ఈ వివరాలు విని షాక్‌కు గురయ్యా. ఇలాంటి వ్యవహారాలు రాష్ట్రంలో లక్షల్లో జరిగాయి.

# దేవుణ్ని అడ్డం పెట్టుకొని రూ.250 కోట్లు దోచేశారు

-**మొదటిపేజీ తరువాయి**

కడప ఎంపీ అవినాష్‌రెడ్డి చంపించారని తెలిసినా.. చంద్రబాబుపై నెపం వేసి దుష్ప్రచారం చేశారన్నారు. దీన్ని సమర్థంగా తిప్పికొట్టలేకపోవడంతోనే 2019 ఎన్నికల్లో పార్టీ నష్టపోయిందన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన బూత్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. "అధికారంలోకి వచ్చాక పార్టీకి దూరమవ్వడం జరగకూడదు. పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు. ముందు తెదేపాను బలోపేతం చేసుకోవాలి. 2019 ఎన్నికల నుంచి బూత్‌స్థాయిలో మన పనితీరు ఎలా ఉందో బేరీజు వేసుకోవాలి" అని లోకేశ్ పేర్కొన్నారు.

**బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేయడంతోనే మంగళగిరిలో గెలుపు**

"బూత్‌స్థాయి నుంచి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం వల్లే గత ఎన్నికల్లో మంగళగిరిలో తెదేపా గెలుపు సాధ్యమైంది. 1985 తర్వాత మంగళగిరిలో తెదేపా జెండా ఎగరలేదు. ఛాలెంజ్‌గా తీసుకున్నా. 2019లో 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. దీంతో నాలో బాధ, ఆవేదన కలిగింది. బూత్‌ల వారీ కార్యకర్తలతో సమీక్ష చేశాను. అక్కడ తీసుకున్న నిర్ణయాల్ని తప్పకుండా అమలు చేశాం. అదే మంగళగిరిలో విజయానికి కారణం" అని తెలిపారు.

4,772 బూత్‌ల బలోపేతానికి 903 మంది సీనియర్ల నియామకం "ఐదు జోన్లలో 4,772 బూత్‌లను బలోపేతం చేయాల్సి ఉంది. ఇందుకు 903 మంది సీనియర్ నాయకుల్ని నియమిస్తూ కార్యాచరణ రూపొందించాం. వీరంతా క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులు తెలుసుకోవాలి. అక్కడి పరిస్థితులపై పార్టీకి నివేదిక ఇవ్వాలి. మీ రాజకీయ భవిష్యత్తు బూత్‌తో ముడిపడి ఉంది" అని లోకేశ్ స్పష్టం చేశారు. నమ్ముకున్న పసుపు జెండా కోసం ప్రాణాలనే త్యాగం చేసిన కార్యకర్తలు ఒక్క తెదేపా సొంతమని చెప్పారు.

"అంజిరెడ్డి తాత, మంజుల, చెన్నుపాటి గాంధీ, తోట చంద్రయ్యలే నాకు స్ఫూర్తి. అందరం కష్టపడి పనిచేద్దాం. ఎంత పని ఒత్తిడి ఉన్నా వారంలో ఒక రోజు పార్టీ కేంద్ర కార్యాలయానికి కేటాయిస్తున్నా" అని చెప్పారు. "పార్టీ నేతలు అలక వీడాలి. అలిగితే నష్టపోయేది మనం, మన పార్టీ, మన రాష్ట్రం. కూటమిలో సమస్యలు ఉంటే మూడు పార్టీలు కూర్చొని చర్చించుకుంటాయి. ఇదే గ్రామస్థాయి వరకు పాటించాలి" అని లోకేశ్ సూచించారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, పలువురు మంత్రులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ను గెలిపిస్తేనే అభివృద్ధి

-**మొదటిపేజీ తరువాయి**

బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు దొందు దొందే ..నిజామాబాద్ జిల్లాలో బీజేపీ, బీఆర్ ఎస్ లను గెలిపిస్తే అభివృద్ధి శూన్యం అన్నారు. బీజేపీనుంచి ఇద్దరు కేంద్ర మంత్రులన్నా.. నిధులు తెచ్చింది నిల్ అన్నారు. నిజామాబాద్ లో రెండుసార్లు బీఆర్ ఎస్ గెలిచినా మురికికూపం చేశారని విమర్శించారు సీఎం రేవంత్ రెడ్డి. అర్వింద్ ను ఎంపీగా గెలిపిస్తే నిజామాబాద్ ను స్మార్ట్ సిటీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు సీఎం రేవంత్‌రెడ్డి. నిజామాబాద్ జిల్లా అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పనిచేస్తోందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెలవాలంటే కాంగ్రెస్ ను గెలిపించుకోవాలన్నారు. అభివృద్దే లక్ష్యంగా నిజామాబాద్ జిల్లాలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశాం.. ఒక కార్పొరేషన్, ఏడు మున్సిపాలిటీలలోవెయ్యి కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు సీఎం రేంత్ రెడ్డి.రూ.600కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌నిర్మిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లా అభివృద్ధికి 100 శాతం సహకరిస్తా..నిధులిచ్చే బాధ్యత నాది.. నిజామాబాద్ ను అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## పాక్‌లో మారణహోమం

-**మొదటిపేజీ తరువాయి**

పాక్‌కు చేరుకున్నారు. ఆయన పర్యటన కొనసాగుతుండగానే ఇస్లామాబాద్‌లో ఈ దాడి జరగడం గమనార్హం. మరోవైపు- మసీదు వద్ద దాడిలో భారత్, అఫ్గానిస్థాన్‌ల ప్రమేయం ఉందని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ నిరాధార ఆరోపణలు చేశారు. వీటిని భారత్ నిర్ద్వంద్వంగా ఖండించింది.

## 6 గ్యారంటీల్లో ఒక్కటైనా అమలు చేశారా?

-**మొదటిపేజీ తరువాయి**

అనేక అభివృద్ధి పనులు జరిగాయి. రెండున్నరేళ్లలో ఆది శ్రీనివాస్ వేములవాడకు ఏం చేశారో చెప్పాలి. కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం నేర్పితే తప్ప గ్యారంటీలు అమలు కావు. పేదల ఖాతాలో ప్రధాని మోదీ రూ.15 లక్షలు వేస్తానన్నారు. ఎవరికైనా వేశారా? భాజపా ప్రతి ఎన్నికలోనూ కులం, మతం, దేవుడి పేరుతో ఓట్లు వేయించుకొని ప్రజలను మోసం చేస్తోంది. ఈ పార్లమెంటు నియోజకవర్గం నుంచి రెండోసారి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ జిల్లా ప్రజలకు చేసిందేమీ లేదు. కాంగ్రెసోళ్లు మహిళలకు ఉచిత బస్సు అని చెప్పి.. పురుషుల వద్ద డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో భారాస అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి' అని కేటీఆర్ పిలుపునిచ్చారు. సమావేశంలో భారాస నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## : మనకెందుకులే అనుకోవద్దు... ప్రతి భక్తుడిపై ధార్మిక బాధ్యత ఉంటుంది:

-**మొదటిపేజీ తరువాయి**

బాధపడి, కర్మకు వదిలేసి ముందుకు సాగే అలవాటు మారాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.పవన్ కల్యాణ్ తన అభిప్రాయాలను వివరిస్తూ, "మనం కులం, మతం, ప్రాంతం, భాషల పరంగా విభజనకు గురై ఉండవచ్చు. కానీ మనందరి ధర్మం ఒక్కటే, దేవుళ్లు కూడా అంతే. మన విశ్వాసాలను, ధర్మాన్ని ఉద్దేశపూర్వకంగా అవమానించినప్పుడు మన బాధను తెలియజేయడం మనందరి కర్తవ్యం. ఇలాంటి కీలక సమయాల్లో పాటించే మౌనం సమిష్టి చైతన్యాన్ని బలహీనపరుస్తుంది" అని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ కేవలం భక్తులుగా మిగిలిపోకుండా, తమ విశ్వాసాలకు స్పృహతో కూడిన సంరక్షకులుగా కూడా వ్యవహరించాలని ఆయన కోరారు.

హిందూ ధర్మాన్ని రక్షించుకోవడమంటే ఇతర మతాలకు వ్యతిరేకంగా ఉండటం కాదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తమ సొంత విశ్వాసాలను, సంప్రదాయాలను కాపాడుకోవడం మాత్రమేనని ఆయన వివరించారు. హిందువులు తమ ధార్మిక బాధ్యతను గుర్తించి, సోమరితనం వీడి, తమ విశ్వాసాల పరిరక్షణకు సమిష్టిగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మార్పు ద్వారానే హిందూ ధర్మం యొక్క గౌరవాన్ని కాపాడుకోగలమని ఆయన ట్వీట్ చేశారు.

## జగన్ పరామర్శ యాత్రలకు ఇద్దరు కార్యకర్తలు బలి..

-**మొదటిపేజీ తరువాయి**

రోడ్డు మార్గంలో బయలుదేరిన జగన్ నాలుగు గంట లైనా ఇబ్రహీంపట్నం చేరలేదు. ఉదయం నుంచీ జగన్ కోసం పడిగాపులు కాసిన వైసీపీ కార్యకర్త రాంబాబు పల్స్ డౌన్ కావడంతో, ఇబ్రహీంపట్నం పంచాయతీ కార్యాలయం వద్ద పడిపోయారు. వెంటనే గొల్లపూడి ఆంధ్రా హాస్పిటల్‌కు తరలించగా చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. అలాగే, ఇబ్రహీంపట్నం కొత్తగేట్‌కు చెందిన భార్గవ్ అనే యువకుడు బైక్ పై స్టంట్ చేస్తూ రోడ్డు పై బారికేట్‌ను గుద్దు కోవడంతో తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అతన్ని సమీపం లోని ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ కన్నుమూశాడు. భార్గవ్ మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు పోలీసులు. కాగా, గతేడాది జూన్ లోనూ ఇలాంటి ఘటనే గుంటూరు జిల్లాలో చోటు చేసుకుంది. సత్తెనపల్లిలో పర్యటించిన జగన్ కిందపడి సింగయ్య అనే వైసీపీ కార్యకర్త మృతిచెందాడు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి జగన్ పర్యటనకు వచ్చిన ప్రతిసారీ భారీగా జనాన్ని సమీకరించి వారి ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని ఆ పార్టీ కార్యకర్తలే చర్చించుకుంటున్నారు. మరోవైపు ట్రాఫిక్, పోలీసు ఆంక్షలు విస్మరిస్తూ లా అండ్ ఆర్డర్ సమస్యలు తెస్తున్నారంటూ ప్రజలు మండి పడుతున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో అసలు నిందితులను కాపాడుతున్నారు

బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కుటుంబం, మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన అవినీతిపై దర్యాప్తు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఈ 26 నెలల పాలనలో ఏం చేసిందో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి డిమాండ్ చేసారు. నిన్న బహిరంగ సభలో చెప్పినట్టే, కాంగ్రెస్ చేసింది ఒక్కటే కొండను తొవ్వి ఎలుకను పట్టిందని అయన అన్నారు.ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్వయంగా ఏమి చెప్తుందో చూడాలి. హైకోర్టు జడ్జీల ఫోన్లు, సినిమా హీరోయిన్ల ఫోన్లు, పత్రిక యజమానులు, పత్రిక రిపోర్టర్లు, రాజకీయ పార్టీ నాయకుల ఫోన్లు ట్యాప్ చేశారని అధికారికంగానే చెప్తున్నారు. చివరకు హైకోర్టు జడ్జీల ఫోన్లు కూడా ట్యాప్ చేశారని బహిరంగంగా అంగీకరిస్తున్నారు. అంతేకాదు, కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన అల్లుడి ఫోన్ కూడా ట్యాప్ చేశారని చెప్తున్నారు. ఇది నేను చెప్పడం కాదు కేసీఆర్ కూతురే స్వయంగా చెప్పిన మాట. ఇంటి అల్లుడి ఫోన్ కూడా ట్యాప్ చేసేంత దుర్మార్గపు పాలన బిఆర్ఎస్ హయాంలో కొనసాగిందని అయన అన్నారు.

# భవిష్యత్తు కోసం కలలు కనకపోవడం నేరం మోదీ





**న్యూ ఢిల్లీ పెన్ సత్తా, నవంబర్ 06::** ఉజ్వల భవిష్యత్తు కోసం కలలు కనకపోవడం నేరం అని ప్రధాని మోదీ విద్యార్థులకు చెప్పారు. పెద్ద కలలు కనాలి, ఆ కలల సాకారం చేసుకోవడానికి కార్యాచరణ ఉండాలని మోదీ విద్యార్థులకు సూచించారు. ప్రధాని అధికారిక నివాసంలో దేశం లోని దేవ్‌మోగ్రా, కోయంబత్తూర్, రాయ్‌పూర్, గువాహటి, ఢిల్లీ నుంచి ఎంపి కైన ఎగ్జామ్ వారియర్స్ మోదీ తో ముచ్చటించారు. సుమారు 4.50 కోట్ల మంది విద్యార్థులను ఉద్దేశించి ప్రధాని 15 నిమిషాలు ప్రసంగించారు. సిబిఎస్ఇ, ఐఎస్సిఇ, ఇతర బోర్డ్ ఎగ్జామ్స్ సమీపిస్తున్న తరుణంలో పరీక్షా పే చర్చ 9 వ ఎడిషన్ సందర్భంగా మోదీ ఎగ్జామ్ వారియర్స్ తో సంభాషించారు. మోదీ తో వివిధ రాష్ట్రాల విద్యార్థులు ముచ్చటించారు. ఈ సందర్భంగా
కలలు కనకపోవడం నేరం, కచ్చితంగా కలలు కనాలి, కానీ కలల్ని కంటే సరిపోదు, దానికితగ్గట్టుగా కార్యాచరణ ఉండాలి అని తెలిపారు. జీవితంలో ప్రతిదానిలో సమతుల్యత ఉండాలి, మీరు ఒక వైపే వంగి ఉంటే కచ్చితంగా పడిపోతారు అని మోదీ హిత బోధ చేసారు. నైపుణ్యాలు రెండు రకాలు, జీవిత నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు, ఎవరైనా దేని పై దృష్టి పెట్టాలని నన్ను అడిగతే రెండింటి పై దృష్టి పెట్టమని చెబుతాను. ఇవి రెండు ఒకదాని కొకటి ముడిపడి ఉంటాయి. అధ్యయనం చేయకుండా, గమనించకుండా, జ్ఞానాన్ని అన్వయించ కుండా ఏదైనా నైపుణ్యాన్ని సంపాదించచ్చా?, నైపుణ్యం ప్రారంభం జ్ఞానం తోనే దాని ప్రాముఖ్యతను తక్కువ అంచనా వేయలేము అని ప్రధాని విద్యార్థులకు సలహానిచ్చారు. విద్యను భారంగా భావించకూడదు, ఇందులో చొరవ, ప్రమేయం ఉండాలి, చిన్న చిన్న చదువులు విజయాన్ని అందివ్వవు, జీవితం కేవలం పరీక్షల గురించి కాదు, విద్య మన అభివృద్ధికి ఒక మాధ్యమం మాత్రమే అన్నారు. మార్కుల పై మాత్రమే దృష్టి పెట్టకుండా, ప్రతి ఒక్కరూ తరగతి గదులు, పరీక్షలకు మించి జీవితంలో మెరుగుదల పై దృష్టి పెట్టాలన్నారు. కొన్నిసార్లు ఉపాధ్యాయులు పరీక్షలకు ముఖ్యమైన వాటిని మాత్రమే బోధిస్తారు, కానీ మంచి ఉపాధ్యాయుడు ప్రతిదీ బోధిస్తాడు, మొత్తం మెరుగుదల పై దృష్టి పెడతాడు అని మోదీ అన్నారు.
ఈ సందర్భంగా అంధుల మహిళా క్రికెట్ టీమ్ సభ్యులను కలిసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. వారికి కళ్లు లేవు, వారు అంధులు, అయినప్పటికీ వారు ఆడటం నేర్చుకుని, వారి వైకల్యం ఉన్నప్పటికీ వరల్డ్ కప్ సాధించే స్థాయికి చేరుకున్నారు. నేను వారి కథలు విన్నప్పుడు నా కళ్లలో నీళ్లు తిరిగాయి అని ఆయన అన్నారు. కంఫర్ట్ జోన్ జీవితాన్ని రూపొందిస్తుందనే భ్రమలో మనం ఉండకూడదు. మనం ఎలా జీవిస్తామో దాని ద్వారా జీవితం ఏర్పడుతుంది. 2047 నాటికి మీరందరూ 35 -- 40 సంవత్సరాల మధ్య ఉంటారు. వికసిత్ భారత్ ను నిర్మించడానికి నేను ఎవరి కోసం కష్టపడి పనిచేస్తున్నాను?, మీరు కూడా దాని కోసం పని చేయకూడదా? అని అడిగారు. అలాగే దేశీయ తయారీకి మద్దతు ఇవ్వాలని యువ భారతీయులకు పిలుపినిచ్చారు. మనం భారతీయ ఉత్పత్తులను కొనుగోలు చేసి ఉపయోగించాలి అని నొక్కి చెప్పాలని ఆయన అన్నారు. గతేడాది సెప్టెంబర్ 17 కి నాకు 75 సంవత్సరాలు పూర్తయ్యాయి, నాకు ఇంకా 25 సంవత్సరాలు మిగిలి ఉన్నాయి, నేను గతాన్ని లెక్కించను, మిగిలిఉన్నదాన్ని లెక్కించను, నేను ఎల్లప్పుడూ రాబోయే వాటి పై దృష్టి పెడతానన్నారు. విద్యార్థులు గత వైఫల్యాల గురించి ఆలోచించకుండా భవిష్యత్తు అవకాశాల పై దృష్టి పెట్టాలని మోదీ విద్యార్థులను కోరారు.



# తెలంగాణ కంటే ఆంద్రాలో 224 రూ ఎక్కువ చెల్లింపు అచ్చెన్న



**విజయవాడ, పెన్ సత్తా, నవంబర్ 06::** ఏపీలో ఆయిల్ పామ్ సాగు చరిత్రలో సరికొత్త రికార్డ్ సృష్టించారు. తెలంగాణ కన్నా ఏపీలో రైతులకు అధిక ధర వస్తోంది. ఈ మేరకు ఏపీలో టన్నుకు రూ.224 అదనపు ధర దక్కుతోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఏపీలో టన్నుకు రూ.20,680 ధర పలుకుతోందని, తెలంగాణలో టన్ను ఆయిల్ పామ్ కు రూ.20,456 ఉంది. ఈ మేరకు రైతులు మంత్రి అచ్చెన్నాయుడును కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయిల్ పామ్ రైతులకు తీపికబురు చెప్పింది. తెలంగాణలో కంటే ఏపీలో టన్నుకు రూ.224 అదనపు ధర చెల్లిస్తున్నారు. 2025-26 కు సంబంధించి నూనె సంవత్సరంలో 20.01% ఓయూఆర్ (ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియో)ను ప్రభుత్వం ప్రకటించిందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ఆయిల్ పామ్ టన్నుకు రూ.20,680 ధర లభించినట్లు మంత్రి చెప్పారు. తెలంగాణలో ఆయిల్ పామ్ రైతులకు జనవరికి సంబంధించి టన్నుకి రూ.20,456 ధర వచ్చిందన్నారు. రాష్ట్రంలో ఆయిల్ పామ్ అధిక ధర లభించడం పై రైతులు విజయవాడ లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో అచ్చెన్నాయుడిని కలిసి ధన్యవాదాలు తెలిపారు. ధర పెంపు నిర్ణయం పై అన్నదాతలు హర్షం వ్యక్తం చేశారు. పామాయిల్ సాగు చరిత్రలో ఆంధ్రప్రదేశ్ సరికొత్త రికార్డు సృష్టించింది. ముఖ్యమంత్రి సారథ్యం లోని కూటమి ప్రభుత్వం తీసుకున్న రైతు పక్షపాత నిర్ణయాల వల్ల తొలిసారిగా తెలంగాణ కంటే ఏపీ లోనే పామాయిల్ రైతులకు అత్యధిక ధర లభిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ధర (రూ. 20,456) కంటే టన్నుకు రూ. 224/- అదనం. గత పదేళ్లలో పామాయిల్ రైతుకు లభించిన అత్యధిక సగటు ధర రూ. 19,579 కాగా, ఇప్పుడు ఆ రికార్డును అధిగమించాం అన్నారు మంత్రి అచ్చెన్నాయుడు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 1.97 లక్షల మంది రైతులు 2.49 లక్షల హెక్టార్లలో సాగు చేస్తూ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టారు. ఈ ఆర్థిక సంవత్సరంలోనే రికార్డు స్థాయిలో 24,535 హెక్టార్లలో సాగు విస్తరణ జరిగింది. రైతులకు అండగా నిలుస్తూ ఇప్పటికే రూ. 181.28 కోట్ల నిధులు విడుదల చేసి, రూ. 137.28 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. డ్రిప్ పరికరాల పై సబ్సిడీ, ఉచిత మొక్కలు, ప్రోత్సాహకాలు అందిస్తూ పంట మార్పిడి దిశగా రైతులకు భరోసా కల్పిస్తున్నాం అన్నారు. రైతుల ముఖాల్లో కనిపిస్తున్న ఈ నవ్వులే మన ప్రభుత్వ విజయానికి నిదర్శనం, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేస్తూ రైతే రాజు అనే నినాదంతో ముందుకు సాగుతాం అని మంత్రి అన్నారు.

# టీటీడీలో తప్పులు చేసిన వారికి శిక్షలు తప్పవు ఎల్వీ సుబ్రహ్మణ్యం




**తిరుమల పెన్ సత్తా, నవంబర్ 06:** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో తప్పులు చేసిన వారికి శిక్షలు తప్పవని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. తాను ఒక సామాన్య భక్తుడిగా కోరుతున్నానని, తప్పు చేసినవారు అంగప్రదక్షిణ చేస్తారో?, కోనేటిలో మునుగుతారో తేల్చుకోవాలని అన్నారు. తిరుమలలో శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగం పై శుక్రవారం నాడు టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం స్పందించారు. 2024 లో లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు కలిసినట్లు సీఎం చంద్రబాబు తనకు చెప్పారని గుర్తు చేసుకున్నారు. లడ్డూ వ్యవహారం పై కూటమి ప్రభుత్వం విచారణ కమిటీ వేసిందన్నారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ, సిట్ దర్యాప్తు చేపట్టిందని వివరించారు ఎల్వీ సుబ్రహ్మణ్యం. భవిష్యత్‌లో ఇలాంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఇది కేవలం తప్పిదమే కాదు, అత్యంత దుర్మార్గమని ఆయన అభివర్ణించారు. వాస్తవాలు త్వరలోనే నిరూపితమవుతాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. అక్రమార్కులు శిక్ష అనుభవించాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ పాపాన్ని ఇప్పటి కైనా రాజకీయ కోణంలో ఆలోచించొద్దని నిందితులకు హితవు పలికారు. చేసిన పాపాలను ఒప్పుకోండంటూ ఈ చర్యలకు పాల్పడిన వారికి ఎల్వీ సుబ్రహ్మణ్యం సూచించారు. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి సన్నిధిలో పని చేసే వారిలో చిత్తశుద్ధి లోపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల ప్రసాదంలో రసాయనాలు కలిపి మహాపాపం చేశారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో అసలు తప్పే జరగలేదన్నట్లు మాట్లాడటం శోచనీయమన్నారు. తప్పు చేసిన వారిలో చిత్తశుద్ధి ఇంకా రావడం లేదని పేర్కొన్నారు. తమకు శిక్షలు పడవనే ధైర్యంతో కొందరు ఉన్నారని ఎల్వీ సుబ్రహ్మణ్యం మండిపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదం తయారీ కోసం.. రోజూ 13 నుంచి 18 వేల కిలోల నెయ్యి వినియోగిస్తారని టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం గుర్తు చేశారు. స్వామివారి పవిత్రమైన ప్రసాదాన్ని అపవిత్రం చేశారని మండిపడ్డారు. అన్నప్రసాదాల్లోనూ అదే నెయ్యి వినియోగిస్తారని వివరించారు. నాణ్యత లేదని తెలిసినప్పుడు నెయ్యి ట్యాంకర్లను ఆపేయాల్సి కదా? అని అప్పటి ప్రభుత్వాన్ని ఎల్వీ సుబ్రహ్మణ్యం సూటిగా ప్రశ్నించారు.

# అన్నదాతకు నాణ్య మైన విద్యుత్



**అమరావతి, పెన్ సత్తా, ఫిబ్రవరి 06:** రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు ఒక్క రూపాయి కరెంట్ ఛార్జీ పెంచలేదని, ఇక పైనా పెంచబోమని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. మార్కాపురం జిల్లా గిద్దలూరులో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ శుక్రవారం పర్యటించారు. గిద్దలూరు నియోజకవర్గం లోని కొమరోలు మండలం కసినపల్లి గ్రామంలో రూ.3.90 కోట్లతో నిర్మించిన 33ల11 కేవీ సబ్ స్టేషన్ ను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా లో ఓల్టేజ్, విద్యుత్ అంతరాయాల సమస్య పరిష్కారానికే సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 సబ్ స్టేషన్ల నిర్మాణం చేస్తున్నామన్నారు. ఆర్డీఎస్ఎస్ పథకాన్ని కూడా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్డీఎస్ఎస్ పథకంతో ఫీడర్ లెవల్ బైఫరికేషన్ చేపట్టామని పేర్కొన్నారు. తద్వారా గ్రామీణ ప్రాంతాల్లోనూ 24 గంటలూ విద్యుత్ సరఫరా చేయడంతో పాటు వ్యవసాయానికి నిరంతరాయంగా 9 గంటల నాణ్య మైన విద్యుత్ ను అందించే వెసులుబాటు కలుగుతుందన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఆర్డీఎస్ఎస్ పథకంలో భాగంగా రూ.650 కోట్లతో ఫీడర్ లెవల్ బైఫర్కేషన్ పనులు జరుగుతున్నాయని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ఇందులో ఇప్పటికే 68 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. ఆర్డీఎస్ఎస్ పనులు జరిగే ప్రాంతంలో విద్యుత్ అంతరాయాల వల్ల కొంత అసౌకర్యం కలుగుతుందని, పథకం వల్ల కలిగే ఉపయోగాల్ని వివరిస్తూ అధికారులే ఈ విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. గిద్దలూరు నియోజకవర్గ పరిధిలో ఓల్టేజ్ సమస్యల పరిష్కారానికి ఇంకా ఐదు సబ్ స్టేషన్లు అవసరం అని స్థానిక ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తన దృష్టికి తీసుకొచ్చారని మంత్రి తెలిపారు. ఆర్థిక వెసులుబాటు చూసుకుని ప్రాధాన్యతా క్రమంలో అన్ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. మార్కాపురం, కనిగిరి ప్రాంతాల్లో రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేస్తున్న గ్యాస్ ప్లాంట్ వంటి సంస్థను గిద్దలూరు ప్రాంతం లోనూ ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అడిగిన రెవెన్యూ డివిజన్ పై కూడా సీఎం సానుకూలంగా స్పందించారని మంత్రి వివరించారు. రూ.7000 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా పనులు రాబోయే రోజుల్లో ఒక్క రూపాయి బిల్లు పెంచకుండా నాణ్య మైన విద్యుత్ ను ప్రజలకు అందించాలన్నదే కూటమి ప్రభుత్వ ఉద్దేశమని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. దానికి అవసరం అయిన 132, 220, 400 కేవీ వంటి సబ్ స్టేషన్లతో పాటు పవర్ లైన్ పనులను రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.7 వేల కోట్లతో చేపట్టామన్నారు. ఒక్క గిద్దలూరు నియోజకవర్గం లోనే రూ.90 కోట్లతో ఆర్డీఎస్ఎస్ పనులు జరుగుతున్నాయన్నారు. ఇందులో రూ.70 కోట్ల పనులు ఇప్పటికే పూర్తయ్యాయన్నారు. ఆర్డీఎస్ఎస్ నిధులతో పనులను త్వరితగతిన పూర్తి చేస్తే, కేంద్ర ప్రభుత్వాన్ని మరిన్ని నిధులు కోరే అవకాశం ఉంటుందని, అధికారులు ఆ దిశగా పనులను వేగవంతం చేయాలని మంత్రి సూచించారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా, ఎవరూ చేయని విధంగా 13 పైసలు ట్రూ డౌన్ చేశామన్నారు. దీనితో పాటు జగన్ మోహన్ రెడ్డి ట్రూ అప్ చేసిన 40 పైసలను పూర్తిగా డౌన్ చేయడంతో పాటు, రాబోయే రోజుల్లో ఒక్కో యూనిట్ పై రూ.1.19 పైసలు తగ్గించే దిశగా పని చేస్తున్నామన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యం లోని గత వైసీపీ ప్రభుత్వంలో అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లు చేసి ప్రజల పై రూ.30 వేల కోట్ల భారం వేశారన్నారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అమలవుతున్న పీఎం సూర్యఘర్ పథకాన్ని అందరూ వినియోగించు కోవాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. సూర్యఘర్ పథకాన్ని వినియోగించుకునే లబ్ధిదారులకు రూ.78 వేల ప్రభుత్వ సబ్సిడీ ఉంటుందని వివరించారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు పూర్తి ఉచితంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ ప్యానల్స్ ను ఇంటి పై ఏర్పాటు చేసుకుంటే సుమారు 30 సంవత్సరాల వరకు లబ్ధి కలుగుతుందన్నారు. ఎక్కువ సోలార్ విద్యుత్ ను ఉత్పత్తి చేస్తే అదనపు లాభం కూడా కలుగుతుందని మంత్రి గొట్టిపాటి వివరించారు. రాష్ట్రం లోని ఒక్కో నియోజకవర్గంలో 10 వేల మంది గృహ వినియోగదారులు సూర్యఘర్ పథకంలో భాగం అయ్యే వెసులుబాటు ఉందన్నారు. అదే విధంగా పీఎం కుసుమ్ తో రైతులకూ సోలార్ విద్యుత్ అందిస్తామన్నారు.

# ఆరంభం లోనే ఘాటెక్కిన మిర్చి ధర..




**వరంగల్, పెన్ సత్తా, ఫిబ్రవరి 06:** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో మిర్చి ధరలు ఘాటెక్కుతున్నాయి. గత రికార్డులను బ్రేక్ చేస్తూ వండర్ హాట్ రకం మిర్చి క్వింటాల్ కు గరిష్ఠంగా రూ.38 వేల ధర పలికి రికార్డు సృష్టించింది. ఏనుమాముల మార్కెట్‌కు మిర్చి రాబడులు గణనీయంగా తగ్గడంతో ధరలు పెరుగుతున్నాయని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. కాగా, బుధవారం వండర్‌హాట్ మిర్చి రూ.37,100 ధర పలికి ఆల్‌టైం రికార్డు సృష్టించగా, ఒక్క రోజు వ్యవధి లోనే రూ.900 పెరిగి రూ.38 వేలు పలకడం విశేషం. వరుసగా రెండు రోజుల నుంచి మిర్చి ధరలు రికార్డు స్థాయికి చేరుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వండర్‌హాట్, 341 రకాలను సాగు చేసిన రైతులకు మంచి లాభాలు వస్తున్నట్లు చెబుతున్నారు. అలాగే యూఎస్ 341 రకం మిర్చికి రూ. 26,700, దీపిక రకం మిర్చికి రూ.27 వేలు, తేజ రకం మిర్చికి రూ.19,500 ధరలు పలికాయి. ఇవే కాకుండాపత్తికి రూ.7,630, మినుములకు రూ.8,602, పెసర్లకు రూ.8,352 గరిష్ఠంగా ధరలు పలికాయి. వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో గురువారం పత్తి ధర స్వల్పంగా తగ్గింది. బుధవారం రూ.7,700 ఉండగా ఒక్క రోజులో క్వింటాల్‌కు రూ.70 తగ్గి రూ.7,630 కి పడిపోయింది. దీంతో ధరలో స్వల్ప తగ్గుదల చోటు చేసుకుంది.

# హైకోర్టులో విజయ్ పిటిషన్ కొట్టివేత




**తమిళనాడు: పెన్ సత్తా, నవంబర్ 06:** ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కజగం (టివీకే) వ్యవస్థాపకుడు విజయ్ కు మద్రాసు హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. 2015-16 అంచనా సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్ను వ్యవహారంలో తనపై విధించిన రూ.1.5 కోట్ల జరిమానాను రద్దు చేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం కొట్టివేసింది. ఈ కేసులో జస్టిస్ సెంథిల్ కుమార్ రామమూర్తి తీర్పునిచ్చారు. ఈ వివాదానికి నేపథ్యం 2015 లో విజయ్ నివాసం పై ఆదాయపు పన్ను శాఖ నిర్వహించిన సోదాలే. ఆ సమయంలో లభించిన పత్రాల ఆధారంగా, 'పులి' సినిమా ద్వారా విజయ్ సుమారు రూ.15 కోట్ల ఆదాయం పొందినప్పటికీ, ఆ మొత్తాన్ని ఆయన ఆదాయపు పన్ను రిటర్నుల్లో వెల్లడించలేదని ఐటీ శాఖ ఆరోపించింది. దీనికి ప్రతిగా, 2016-17 ఆర్థిక సంవత్సరానికి తాను మొత్తం రూ.35.42 కోట్ల ఆదాయాన్ని ప్రకటించినట్లు విజయ్ పేర్కొన్నారు. అయితే, సోదాల అనంతరం జరిపిన విచారణలో ఆదాయపు పన్ను శాఖ ఈ ఆదాయం పూర్తిగా వెల్లడించలేదన్న అభిప్రాయానికి వచ్చి, ఆదాయపు పన్ను చట్టం లోని నిబంధనల ప్రకారం 2022 జూన్ 30 న రూ.1.5 కోట్ల జరిమానా విధించింది. ఈ ఉత్తర్వును సవాలు చేస్తూ విజయ్ హైకోర్టును ఆశ్రయించారు. విజయ్ తరఫు వాదనలో కీలక అంశం ఏమిటంటే-జరిమానా ఉత్తర్వు చట్టపరంగా నిర్ణయించిన గడువు లోపు జారీ కాలేదన్నది. ఆదాయపు పన్ను చట్టం ప్రకారం, జరిమానా ఉత్తర్వు 2019 జూన్ 30 లోపు ఇవ్వాల్సి ఉండగా, మూడేళ్ల ఆలస్యంగా 2022 లో ఇచ్చారని ఆయన వాదించారు. ఈ కారణంగా జరిమానా ఉత్తర్వు చెల్లదని కోర్టు ప్రకటించాలని కోరారు. ఈ వాదనను పరిగణన లోకి తీసుకున్న సింగిల్ జడ్జి 2022 ఆగస్టు 16 న జరిమానా వసూలు పై తాత్కాలిక స్టే ఇచ్చారు. మరో వైపు, ఆదాయపు పన్ను శాఖ తమ వాదనలో చట్టం లోని సంబంధిత సెక్షన్లను ప్రస్తావించింది. కేసుకు సంబంధించిన న్యాయ ప్రక్రియలు, అప్పీల్స్ కొనసాగుతున్న సమయంలో జరిమానా విధించడానికి గడువు పొడిగింపు వర్తిస్తుందని, అందువల్ల 2022 లో జారీ చేసిన ఉత్తర్వు పూర్తిగా చట్టబద్ధమేనని ఐటీ శాఖ స్పష్టం చేసింది. జరిమానా నోటీసు, తదనంతర చర్యలన్నీ ఆదాయపు పన్ను చట్ట పరిధిలోనే జరిగాయని వాదించింది. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరం జస్టిస్ సెంథిల్ కుమార్ రామమూర్తి ఆదాయపు పన్ను శాఖ వాదనలతో ఏకీభవించారు. జరిమానా ఉత్తర్వు చట్ట విరుద్ధమని చెప్పడానికి ఎలాంటి బలమైన కారణాలు లేవని కోర్టు స్పష్టం చేసింది. గడువు అంశం పై విజయ్ చేసిన వాదనను తోసిపుచ్చుతూ, ఆదాయపు పన్ను చట్టం ప్రకారం జరిమానా విధింపు చెల్లుబాటవుతుందని తీర్పు ఇచ్చింది. దీంతో విజయ్ దాఖలు చేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. స్వేచ్ఛ ఉందని కోర్టు స్పష్టం చేసింది. అయితే ఈ తీర్పుతో విజయ్‌కు అన్ని మార్గాలు మూసుకుపోలేదు. హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ, గడువు అంశం కాకుండా ఇతర కారణాల ఆధారంగా ఆదాయపు పన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ (ఐటిఏటి) ను ఆశ్రయించే స్వేచ్ఛ ఉందని కోర్టు స్పష్టం చేసింది. అంటే, జరిమానా అంశం పై న్యాయ పోరాటం ఇంకా పూర్తిగా ముగిసినట్టుకాదు. సినీ రంగంలో అగ్ర నటుడిగా, రాజకీయ రంగంలో కొత్త పార్టీ స్థాపకుడిగా ఉన్న విజయ్‌కు ఈ తీర్పు ప్రాధాన్యత సంతరించుకుంది. రాజకీయ ప్రవేశం తర్వాత ఆయన ఎదుర్కొంటున్న తొలి పెద్ద న్యాయపర మైన సవాళ్లలో ఇదొకటిగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# జనం నిన్ను తిరస్కరించారు..ప్రశాంత్ కిశోర్ కు సుప్రీంకోర్టు చీవాట్లు




**బీహార్ : పెన్ సత్తా, నవంబర్ 06:** మాజీ రాజకీయ వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ కు దేశ అత్యున్నత న్యాయస్థానంలో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన పిటీసన్ విచారణ సందర్భంగా చేదు అనుభవాన్ని చవి చూశారు. సుప్రీం కోర్టు న్యాయ మూర్తులు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజలు తనను తిరస్కరించారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని న్యాయమూర్తులు హితబోధ చేశారు. అయినా తన ప్రాచుర్యం కోసం సుప్రీంకోర్టు వంటి న్యాయవేదికలను వాడుకోవాలనుకోవడం సరికాదని అన్నారు. గత ఏడాది బీహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలను సవాల్ చేస్తూ ప్రశాంత్ కిషోర్ సారథ్యం లోని జన్ సురాజ్ పార్టీ ఈ పిటీషన్ ను దాఖలు చేసింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు సజావుగా వెలువడలేదని, పోలింగ్ ప్రక్రియ చట్ట బద్ధంగా జరగలేదని ప్రశాంత్ కిశోర్ ఈ పిటీషన్ లో పొందుపరిచారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించాక అప్పటి ప్రభుత్వం ఓటర్లను ఆకట్టుకోవడానికి ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన ద్వారా మహిళా లబ్ధిదారులకు రూ. 10,000 బదిలీ చేసిందని అన్నారు. దీన్ని ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనగా అభివర్ణించారు. ఈ పిటీషన్ ను విచారించడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జాయ్ మాల్యా బాగ్చి ధర్మాసనం వద్దకు పిటీషన్ కు విచారణకు రాగానే న్యాయమూర్తులు కీలక వ్యాఖ్యలు చేశారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను రద్దు చేసి, కొత్తగా పోలింగ్ నిర్వహించాలనే అభ్యర్థనను తోసిపుచ్చారు. మీ పార్టీకి ఎన్ని ఓట్లు వచ్చాయి?, ప్రజలు మిమ్మల్ని తిరస్కరించిన తర్వాత, ప్రజల్లో మళ్లీ తమ ప్రాచుర్యాన్ని పెంచు కోవడానికి న్యాయ వేదికను ఉపయోగించు కుంటున్నారు అని చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ఘాటు వ్యాఖ్యానించారు. ఒక పార్టీ అభ్యర్థన మేరకు మొత్తం రాష్ట్రానికి విస్తృత ఉత్తర్వులను ఇవ్వలేమని ఆయన స్పష్టం చేశారు. ఇది రాష్ట్ర స్థాయి వివాదం కావడం వల్ల పాట్నా హైకోర్టును ఆశ్రయించాలని ప్రశాంత్ కిశోర్ కు సూచించారు. గత ఏడాది 243 స్థానాల బీహార్ అసెంబ్లీలో బీజేపీ నేతృత్వం లోని ఎన్డీఏ 202 స్థానాలు గెలిచి అధికారం చేపట్టింది. ఇండియా కూటమి 35 సీట్లు సాధించింది. జన సురాజ్ పార్టీ ఒక్క సీటు కూడా గెలవలేకపోయింది, దాని అభ్యర్థులందరూ డిపాజిట్‌ను కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ అభ్యర్థులను నిలబెట్టినప్పటికీ, ప్రశాంత్ కిశోర్ మాత్రం పోటీ చేయలేదు.

# కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు..దుర్గేష్

- స్థానికులకు కూడా ఆదాయం కోసం ప్రభుత్వం ప్లాన్..




**రాజమహేంద్రవరం, పెన్ సత్తా, ఫిబ్రవరి 06:** గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై ఏపీ ప్రభుత్వం దృష్టి సారించింది. వచ్చే ఏడాది జూన్‌లో గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పుష్కరాల సన్నద్ధత పై మంత్రి కందుల దుర్గేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలను నిర్వహించాలని, టెంట్ సిటీలు, హోమ్?స్టేలతో పాటుగా మందువా లోగిళ్లకు కూడా ఆర్థికంగా లాభం వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 2027 లో జరిగే గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమం లోనే ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ గోదావరి పుష్కరాల సన్నద్ధత పై సమీక్ష నిర్వహించారు. రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి తొలిసారిగా సమీక్షా సమావేశం నిర్వహించారు. గోదావరి పుష్కరాలు 2027 జూన్ 26 న ప్రారంభం కానున్నాయి. 12 రోజులపాటు గోదావరి పుష్కరాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో సమీక్ష నిర్వహించిన మంత్రి గోదావరి పుష్కరాలను దేశానికి గర్వకారణంగా నిలిపేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. భక్తుల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని కుంభమేళా తరహాలో అత్యున్నత ప్రమాణాలతో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. టెంట్ సిటీలు, హోమ్‌స్టేలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. మరో వైపు గోదావరి పుష్కరాల ద్వారా స్థానికులకు ఆర్థికంగా లాభాలు చేకూర్చేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తున్నట్లు మంత్రి వివరించారు. ఉభయ గోదావరి జిల్లాల్లోని మందువా లోగిళ్లకు ప్రాధాన్యమిస్తూ స్థానికులకు ఆర్థిక లాభాలు చేకూరేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. మరో వైపు గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తులు ఒకే ఘాట్ వద్దకు గుమికూడకుండా, ఒకే ఘాట్ వద్దకు చేరకుండా అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు. ఇందులో భాగంగా పుష్కరాల సమయంలో గోదావరి పరివాహక ప్రాంతంలో ఏ ప్రాంతంలో స్నానం చేసినా కూడా పుణ్య ఫలం సమానమే అనే అవగాహనను ప్రజలు, భక్తుల్లో కల్పించేందుకు ప్రముఖ ప్రవచనకర్తల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారు. మరో వైపు గోదావరి పుష్కరాల సందర్భంగా రూ.97 కోట్ల వ్యయంతో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు చేపట్టారు. ఈ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా పుష్కర్ ఘాట్ల అభివృద్ధితో పాటుగా, హేవలాక్ వంతెన ఆధునికీకరణ పనులను ప్రభుత్వం చేపడుతోంది. అలాగే బ్రిడ్జిలంకలో వాటర్ స్పోర్ట్స్ ఏర్పాటు చేస్తున్నారు, కడియంలో ఎక్స్‌పీరియన్స్ సెంటర్, నిడదవోలు లోని కోటసత్తెమ్మ ఆలయ అభివృద్ధి, శెట్టిపేటలో బోట్ షికారు పనులను ప్రభుత్వం చేపడుతోంది. అలాగే పుష్కరాల నేపథ్యంలో రహదారుల అనుసంధానాన్ని పెంచడం కోసం కేంద్రం సహకారంతో భారీ ప్రాజెక్టుల పై కూడా దృష్టి సారించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్ల విషయంలో అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేస్తూ శాంతి భద్రతలు, పార్కింగ్, రవాణా, పరిశుభ్రత వంటి అంశాలలో ఇబ్బందులు లేకుండా చూడాలని మంత్రి ఆదేశించారు. గోదావరి పుష్కరాలు 2027 -- భక్తి, సంస్కృతి, పర్యాటక సమ్మేళనంగా నిలవాలని, అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ఏపీ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

# టీటీడీ ఈఓగా బాధ్యతలు స్వీకరించిన ముద్దాడ





**తిరుమల, పెన్ సత్తా, ఫిబ్రవరి 06:** టీటీడీ కొత్త కార్యనిర్వహణాధికారిగా బదిలీ అయిన సీనియర్ ఐఏఎస్ అధికారి ముద్దాడ రవిచంద్ర శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ ఉదయం సరిగ్గా 10:08 నిమిషాలకు తాత్కాలిక ఈఓ సీహెచ్ వెంకయ్య చౌదరి నుంచి బాధ్యతలను స్వీకరించారు. శ్రీవారి ఆలయం ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది. అంతకు ముందు శ్రీవారి సేవలో ముద్దాడ రవిచంద్ర కుటుంబసభ్యులతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒక సాధారణ భక్తుడిగా స్వామివారి భక్తులకు సేవ చేసే అవకాశం లభించడం పై ఆనందం వ్యక్తం చేశారు. భక్తులు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టేందుకు పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని, దేవుని ఆశీర్వాదంతో తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తానని ఆయన తెలిపారు. టీటీడీ పాలక మండలి, అనుభవజ్ఞుల మార్గనిర్దేశం, ఉద్యోగుల సహకారంతో భక్తులకు మరింత మెరుగైన సదుపాయాలు, సేవలు అందించేందుకు కృషి చేస్తానని, స్వామివారి కృపతో ఈ సేవా కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయని ముద్దాడ రవిచంద్ర పేర్కొన్నారు. తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. నిన్న స్వామివారిని 61,655 మంది భక్తులు దర్శించుకోగా 21,003 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ.3.89 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 26 కంపార్టు మెంట్లు నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 12 గంటల్లో సర్వదర్శనం అవుతుందని వివరించారు. అనంతరం రోజువారీ సమీక్ష సమావేశాలు, తిరుమలలో ఈ నెల 26 న ప్రారంభం కానున్న శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల ఏర్పాట్ల గురించి చర్చించే అవకాశం ఉంది. బాధ్యతలను స్వీకరించడానికి గురువారం రాత్రే ఆయన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు వచ్చారు. గాయత్రి నిలయం అతిథి గృహంలో బస చేశారు. సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈఓ వీరబ్రహ్మం, సీవీఎస్ఓ మురళీకృష్ణ తదితరులు స్వాగతం పలికి మర్యాద పూరకంగా కలిశారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వివాదం తలెత్తిన అనంతరం బదిలీ వేటును ఎదుర్కొన్న రెండో టీటీడీ ఈఓ అనిల్ కుమార్ సింఘాల్. తొలుత శ్యామలరావు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సింఘాల్ టీటీడీ ఈఓగా అపాయింట్ అయ్యారు. ఇప్పుడు ఆయన పై కూడా వేటు పడింది. సిట్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం సింఘాల్ ను తప్పించింది. గతంలో ఈవోగా పని చేసిన సమయంలో ఆయన పై చర్యలు తీసుకోవాలని సిఫారసు చేసిందీ నివేదిక. కాగా- శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు ఈ నెల 26 వ తేదీన ప్రారంభం కానున్నాయి. మార్చి 2 వ తేదీ వరకు జరుగనున్నాయి. ప్రతీ రోజూ సాయంత్రం 7 నుండి 8 గంటల వరకు పుష్కరిణిలో స్వామి, అమ్మవారు తెప్ప పై విహరిస్తారు. అశేష భక్తజనులను కటాక్షిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు సీతా లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్ర మూర్తి తెప్పల పై పుష్కరిణిలో మూడు చుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేస్తారు. రెండవ రోజు రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణ స్వామి తెప్పల పై మూడు సార్లు విహరిస్తారు. మూడోవరోజు శ్రీభూ సమేతంగా మలయప్ప స్వామి మూడుసార్లు పుష్కరిణిలో చుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. ఇదేవిధంగా శ్రీమలయప్ప స్వామి నాలుగో రోజు మార్చి 1 న అయిదు సార్లు, చివరి రోజు 2 వ తేదీ ఏడు సార్లు తెప్ప పై పుష్కరిణిలో విహరించి భక్తులను కటాక్షిస్తారు. తెప్పోత్సవాల కారణంగా 26, 27 తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, 28 వ తేదీ.. అలాగే 1, 2 తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

# మా ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం..

- జగన్ పర్యటన వల్ల ప్రజలు ఇబ్బంది పడొద్దు..
- జగన్ పై మంత్రి డీబీవీ స్వామి ధ్వజం



**విజయవాడ, ఫిబ్రవరి 06:** జగన్ తమ ప్రభుత్వం పై బురదజల్లితే చూస్తు ఊరుకోమని, అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించమని డోలా బాల వీరాంజనేయ స్వామి హెచ్చరించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ఆంధ్రప్రదేశ్ సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ విజయవాడ పర్యటన పై వ్యాఖ్యలు చేశారాయన. జగన్ పర్యటనకు తామెప్పుడూ ఆటంకం కలిగించమని స్పష్టం చేశారు. శుక్రవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు ఓరియెంటేషన్ ప్రోగ్రామ్ జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి వీరాంజనేయ స్వామి హాజరై మాట్లాడారు. జగన్ పర్యటన వల్ల ప్రజలకు ఇబ్బంది ఉండకూడదని మంత్రి చెప్పుకొచ్చారు. మాజీ సీఎం పర్యటన వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం పై బురదజల్లితే చూస్తు ఊరుకోమని హెచ్చరించిన ఆయన, జగన్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఉపేక్షించమని హెచ్చరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఎక్కువసేపు ఆపించద్దని సీఎం చంద్రబాబు తమను ఆదేశించారని, ప్రజల సౌఖ్యమే మనకు కావాలని చెబుతారని మంత్రి ప్రస్తావించారు. జగన్ పెళ్లిళ్లు, ఫంక్షన్ల వద్ద కూడా తమ ప్రభుత్వం పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రాజకీయం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ తన బుద్ధి మార్చు కోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. 2047 నాటికి ఇండియా అభివృద్ధి చెందుతున్న దేశం నుంచి, అభివృద్ధి చెందిన దేశంగా మారాలని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి ఆకాంక్షించారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల్లో మనం రెండో స్థానంలో ఉన్నాం అని, జీడీపీ లో మూడో స్థానంలో చేరబోతున్నాం. మనమిత్ర, ఆదర్ సెంటర్స్, మీ సేవ వంటి టెక్నాలజీ మొత్తాన్ని మన శాఖ ద్వారా ఇంప్లిమెంటేషన్ చేస్తున్నాం. ప్రభుత్వానికి సంబంధించిన సుమారు 100 సేవలను మేము అందిస్తున్నాం. సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల నుంచి ఈ సేవలు అందిస్తున్నాం. వీటి తనిఖీల కోసం కోసం సుమారు 70 నుంచి 100 మంది సిబ్బంది కేటాయిస్తున్నాం. లోపాలు సరిదిద్ది సక్రమ మైన మార్గంలో ప్రజల కోసం సరైన సేవలు అందిస్తాం. కొత్త సిబ్బందికి ఓరియెంటేషన్ ప్రోగ్రాం ద్వారా ట్రైనింగ్ ఇస్తున్నాం. క్వాలిటీ వర్క్ చేయించు కోవడానికే ఇంత మంది సిబ్బందిని కేటాయిస్తున్నాం. ప్రభుత్వం నుంచి అందే పథకాలు అందుతున్నాయో లేదో ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నాం అని మంత్రి తెలిపారు.

# విద్యా విప్లవంతో ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిన భారత మహిళ




**ఇంటర్నెట్ డెస్క్: పెన్ సత్తా, నవంబర్ 06:** మురికివాడ లోని పాడైపోయిన గోడ ఒక రోజు పిల్లల భవిష్యత్తును మార్చగలదని ఎవరైనా ఊహించారా? చాక్ పీస్, బ్లాక్‌బోర్డ్, క్లాస్‌రూమ్ లేకుండానే అక్షరాలు, సంఖ్యలు, శాస్త్రం నేర్పవచ్చని ప్రపంచానికి నిరూపించిన భారతీయ ఉపాధ్యాయురాలు రూబల్ నాగి. ఆమె ఆలోచనలకే కాదు, ఆచరణకు దక్కిన గౌరవం ప్రపంచానికి భారతదేశ సత్తాను మరోసారి నిరూపించింది. ఫిబ్రవరి 5, 2026 న దుబాయ్‌లో జరిగిన వరల్డ్ గవర్నమెంట్స్ సమ్మిట్‌లో, ప్రపంచ నేతలు, విధానకర్తల సమక్షంలో రూబల్ నాగి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. వార్కీ ఫౌండేషన్, యునెస్కో సంయుక్త ఆధ్వర్యంలో గేమ్స్ ఎడ్యుకేషన్ నిర్వహించే ఈ అవార్డు, ప్రపంచం లోనే అత్యున్నత ఉపాధ్యాయ గౌరవంగా గుర్తింపు పొందింది. 2015 లో ప్రారంభ మైన ఈ పురస్కారాన్ని అందుకున్న పదవ ఉపాధ్యాయురాలుగా రూబల్ చరిత్ర సృష్టించారు. మురికివాడల నుంచి మలుపు తీసుకున్న విద్య గత రెండు దశాబ్దాల్లో, రూబల్ నాగి తన రూబల్ నాగి ఆర్ట్ ఫౌండేషన్ ద్వారా భారతదేశ వ్యాప్తంగా 100 కు పైగా వెనుకబడిన ప్రాంతాల్లో 800 కు పైగా అభ్యాస కేంద్రాలు స్థాపించారు. పాఠశాలకు వెళ్లని పిల్లలకు ప్రాథమిక విద్య, డ్రాపౌట్స్‌కు తిరిగి చదువు, స్కూల్ పిల్లలకు పరిహార విద్య – అన్నీ ఒకే మోడల్‌లో అందించారు. 'లివింగ్ వాల్స్ ఆఫ్ లెర్నింగ్' – గోడల పై జ్ఞానం రూబల్ పనిలో అత్యంత విప్లవాత్మక ఆలోచన లివింగ్ వాల్స్ ఆఫ్ లెర్నింగ్. పాడుబడ్డ గోడల పై వేసిన రంగుల కుడ్య చిత్రాలు ఇప్పుడు అక్షరాస్యత, గణితం, సైన్స్, పరిశుభ్రత, చరిత్ర, పర్యావరణ అవగాహన నేర్పే గురువులయ్యాయి. ఈ గోడలు పిల్లలతో పాటు తల్లిదండ్రులు, స్థానిక సమాజాన్నీ అభ్యాసంలో భాగస్వామ్యం చేస్తున్నాయి. వాస్తవ సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారం పేదరికం, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలు, అనియమిత హాజరు, మౌలిక వసతుల కొరత – ఇవన్నీ కేవలం గణాంకాలు కావని, నేలమీద ఉన్న వాస్తవాలని రూబల్ గుర్తించారు. అందుకే అనువైన సమయాలు, పునర్వినియోగ వస్తువులతో ప్రత్యక్ష అభ్యాసం, జీవితానికి పనికొచ్చే నైపుణ్యాలతో విద్యను అందుబాటు లోకి తీసుకొచ్చారు. ఫలితాలు మాటలకన్నా గొప్పవి ఈ మోడల్ వల్ల అనేక ప్రాంతాల్లో డ్రాపౌట్ రేట్లు 50 శాతానికి పైగా తగ్గాయి. దీర్ఘకాలిక పాఠశాల నిలుపుదల మెరుగుపడింది. 600 మందికి పైగా వాలంటీర్లు, జీతంతో పనిచేసే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి, దేశవ్యాప్తంగా విస్తరించదగిన విద్యా మోడల్‌ను నిర్మించారు. 1 మిలియన్ బహుమతి... లక్షల జీవితాల కోసం ఈ భారీ బహుమతి మొత్తాన్ని రూబల్ నాగి వ్యక్తిగతంగా వినియోగించ బోమని స్పష్టం చేశారు. ఉచిత వృత్తిపర మైన శిక్షణ, డిజిటల్ అక్షరాస్యత అందించే సంస్థను నిర్మించి, లక్షలాది అణగారిన పిల్లలు, యువత జీవితాల్లో మార్పు తీసుకురావడమే ఆమె లక్ష్యం. ఉపాధ్యాయురాలే కాదు, అంతర్జాతీయ కళాకారిణి విద్యతో పాటు కళను సమాజ మార్పుకు సాధనంగా మలిచిన వ్యక్తిత్వం రూబల్. ఆమె ఇప్పటివరకు 850 కి పైగా కుడ్య చిత్రాలు, శిల్పాలు, 200 కు పైగా అంతర్జాతీయ ప్రదర్శనలు నిర్వహించారు. రాష్ట్రపతి భవన్ మ్యూజియంలో ప్రదర్శనకు ఆహ్వానించబడిన తొలి కళాకారిణిగా గుర్తింపు పొందారు. ఆమె రచనలు భారత రాష్ట్రపతి శాశ్వత సేకరణలో నిలిచాయి. గౌరవాల జాబితాలో మరో మైలురాయి జిజిమాత అవార్డు, జిఆర్ 8 అవార్డు, మ్యాప్ నోబెల్ ఆర్టిస్ట్ అవార్డు, హల్లో ఊర్జ అవార్డు వంటి అనేక గౌరవాల తర్వాత, గ్లోబల్ టీచర్ ప్రైజ్ 2026 ఆమె సేవలకు ప్రపంచ స్థాయి ముద్ర వేసింది.

# 5 వేల వాట్స్ తో మెగా సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు చర్యలు

**ఏర్పాటుకు ముందుకు వచ్చిన రిలయన్స్ కంపెనీ**

**స్థానికంగా 4,500 మందికి ఉద్యోగ అవకాశాలు**







**ఆమడగూరు, పెన్ సత్తా, ఫిబ్రవరి 06:** పుట్టపర్తి నియోజకవర్గంలో 5 వేల మెగావాట్స్ సోలార్ ఉత్పత్తి చేయడానికి ఎంతో అనుకూల ప్రాంత మైన పుట్టపర్తి నియోజవర్గంలో రిలయన్స్ కంపెనీ ప్రతినిధులు చర్యలు చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో ఆ దిశగా ఆ కంపెనీ ప్రతినిధులు శుక్రవారం నియోజకవర్గం లోని అమడగూరు మండలంలో రిలయన్స్ కంపెనీ ప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పర్యటించి స్థానిక తహశీల్దార్లు, ప్రజా ప్రతినిధులు, స్థానిక రైతులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయం పై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ సత్యసాయి జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన అమడగూరు అభివృద్ధికి కూడా నోచుకోలేదన్నారు. ఇలాంటి సమయంలో ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికీ ప్రత్యేకంగా తీసుకెళ్ళడంతో ప్రభుత్వం స్పందించి పుట్టపర్తి నియోజకవర్గానికి ఈ అవకాశం ఇచ్చిందుకు నియోజవర్గ ప్రజల తరపున సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ఎంఎల్ఏ పల్లె సింధూర ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోలార్ కు ఈ ప్రాంతం ఎంతో అనుకూలమన్నారు. ముందుగా ఆమడ గూరు మండలంలో 25 వేల ఎకరాల్లో సుమారు 5 వేల మెగా వాట్స్ సోలార్ ఉత్పత్తి చేయడానికి కంపెనీ రైతులతో ఒప్పందం చేసుకోవడానికి సిద్ధంగా ఉందన్నారు. ఏడాదికి ఒకొక్క రైతుకు ఎకరాకు రూ.30 వేలు చొప్పున సోలార్ పవర్ ఉత్పత్తికి కంపెనీ చెల్లిస్తున్నారని, రెండేళ్ల తర్వాత 5% చొప్పున పెంచుతూ 30 ఏళ్ల పాటు వీటికి కాలపరిమితి ఒప్పందం కుదుర్చుకోనీ రైతుల అంగీకారం తో ముందుకు పోయే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదే విధంగా ఓడి చెరువు, నల్లమాడ మండలాల్లో కూడా మరో 70 వేల ఎకరాల్లో సోలార్ ఉత్పత్తి ప్రాజెక్ట్ ఏర్పాటు చేయడానికి రిలయన్స్ కంపెనీ ప్రతిపాదనలతో ముందుకు వచ్చిందని తెలిపారు. రైతులకు ఎలాంటి నిర్ణయం జరగకుండా 30 వేల చొప్పున ఏడాదికి చెల్లించే విధంగా కంపెనీ అంగీకారం తెలిపిందని తెలిపారు. ఈ మూడు మండలాల్లో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు అయితే సుమారు 4500 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా మరో రెండు వేల మందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. రైతులు ఉదారంగా ముందుకొచ్చి సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు తగిన సహాయ సహకారాలు అందించి ఇందులో భాగస్వాములు కావాలని పల్లె సింధూర రెడ్డి కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో సైన్సు సిటీ పేరుతో ఏపీ ఐ ఐ సి ద్వారా వేలాది ఎకరాల భూములు సేకరించి పరిశ్రమ రాకపోవడంతో ఆ భూములు నిరుపయోగంగా మారాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రిలయన్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఈ ప్రాంతంలో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు ముందుకు వచ్చిందని అందుకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో ఇది సాధ్యమైందని అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి తో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ముఖ్యమంత్రి, నారా లోకేష్ దృష్టికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీసుకెళ్లడంతో కూటమి ప్రభుత్వం స్పందించి ఈ పరిశ్రమల ఏర్పాటుకు రిలయన్స్ కంపెనీ ప్రతినిధులను ఇక్కడికి పంపించిందని గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో తులార్ ప్రాజెక్టు ఏర్పాటుకు ముందుకు వచ్చిన రిలయన్స్ కంపెనీ యాజమాన్యానికి ,ప్రతినిధులకు ఈ ప్రాంత ప్రజల తరపున రైతాంగం తరుపున సీఎంకు, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో సోలార్ ప్రాజెక్టులే కాకుండా మరిన్ని ఐటీ, ఇండస్ట్రియల్ పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిశ్రమల హబ్బుగా మార్చేందుకు ఎమ్మెల్యే పద సింధూర రెడ్డి కృషి చేస్తారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వస్తె అనుకూల మైన భూములతో పాటు రైతుల అంగీకారంతో ముందుకు వెళ్లే విధంగా అన్ని విధాలుగా తగిన సహాయ సహకారాలు ప్రభుత్వం ద్వారా అందిస్తామని కంపెనీ ప్రతినిధులకు స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమడ గూరు మండల కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, కూటమి పార్టీల నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ ప్రసాద్ రెడ్డి , వల్లెపు సోమశేఖర్ , మార్కెట్ యార్డ్ పాలకవర్గ సభ్యులు నంజప్ప , నిజాం ,కంచి సురేష్,మాజీ కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి , టీడీపీ నాయకులు కుమార్ రెడ్డి, రాజారెడ్డి ,బోడెప్ప,రామచంద్ర , రామకృష్ణ ,భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు.









**జి.కొండూరు, పెన్ సత్తా, ఫిబ్రవరి 06:** జి.కొండూరు మండలం లోని కోడూరు గ్రామంలో రూ.36 లక్షల 15 ఆర్థిక సంఘం నిధులతో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం గోకులం షెడ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు మాట్లాడుతూ పల్లెల్లో వైద్య ఆరోగ్య సేవలను గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ద్వారా విస్తృతంగా అందిస్తున్నట్లు వెల్లడించారు. గ్రామంలో పశువుల ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు కోరగా, దీనికి తగు కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నట్లుగా పేర్కొన్నారు. కోడూరు గ్రామంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాదు కి ఘనస్వాగతం లభించింది. మామిడితోటల్లో కాయలను కోసేందుకు ట్రాక్టరుకు లిఫ్టును అమర్చిన గెరా విజయ కుమార్ ను అభినందించారు. ముక్కామల తరుణిప్రియ పుష్పాలంకరణ వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ ను ముక్కలు చేస్తాం..ఎల్ఈటి

- లష్కర్ ఉగ్రవాది సంచలన హెచ్చరిక





**పాకిస్తాన్: పెన్ సత్తా, నవంబర్ 06:** భారత్ పై పాకిస్థాన్, టెర్రరిస్టు సంస్థలు కుట్రలు చేస్తూనే ఉన్నాయి. గతేడాది పహల్గామ్ దాడికి ప్రతీకారంగా పాకిస్థాన్ పై ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే. అయినా కూడా పాకిస్థాన్ భారత్ పై కుతంత్రాలు చేస్తూనే ఉంది. అయితే తాజాగా భారత్ పై లష్కర్– ఈ – తోయిబా కమాండర్ ఒకరు సంచలన ఆరోపణలు చేశారు. దిల్లీ, ఆగ్రాలో బాంబు దాడులకు పిలుపునిచ్చారు. లష్కరే తోయిబా (ఎల్ఈటి) సీనియర్ కమాండర్ ఒకరు భారత ప్రధాన నగరాల పై దాడి చేస్తామని, భారతదేశాన్ని ముక్కలు ముక్కలు చేస్తామని లాహోర్ లో బహిరంగంగా హెచ్చరించారు. ఈ సంఘటన పాకిస్థాన్ తీవ్రవాదులకు బహిరంగంగా ఆశ్రయం కల్పిస్తోందనే ఆరోపణలను మరోసారి వెలుగు లోకి తెచ్చింది. ఎల్ఈటి కీలక ఆపరేటివ్‌గా గుర్తించిన సయ్యద్ అబ్దుల్ రెహ్మాన్ నఖ్వి, పలువురు రాజకీయ ప్రముఖులు హాజరైన ఒక సభలో కాశ్మీర్‌ను విడిపిస్తామని, దిల్లీ, ఆగ్రాల పై దాడుల గురించి స్పష్టంగా హెచ్చరించారు. ఈ బెదిరింపులు రహస్యంగా కాకుండా, పాకిస్థాన్ లోని అతిపెద్ద నగరమైన లాహోర్ లోని బహిరంగ వేదిక నుండి రావటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పాకిస్థాన్ కాశ్మీర్ సంఘీభావ దినోత్సవంగా పాటించే వార్షిక కార్యక్రమం సందర్భంగా ఈ ప్రసంగం జరిగింది. భారత్ దీనిని తరచుగా పాక్ వ్యతిరేక కథనాలను పెంచడానికి ఉద్దేశించిన ప్రచార చర్యగా విమర్శిస్తుంది. జనసందోహాన్ని ఉద్దేశించి నఖ్వి, అఖండ భారత్ ను ఖండ్ ఖండ్ కర్ దేంగే (మేము ఐక్య భారతదేశాన్ని ముక్కలు చేస్తాము), మేము ఆగ్రాను తగలబెడతాము, దక్కన్ ను మండించి, దిల్లీని కంపింపజేస్తాము అని ప్రకటించారు. లష్కరే తోయిబాకు రాజకీయ ముఖంగా పరిగణించబడే పాకిస్థాన్ మర్కజీ ముస్లిం లీగ్ తో నఖ్వికి సంబంధం ఉంది. ఎల్ఈటి వ్యవస్థాపకుడు హాఫీజ్ సయీద్ కుమారుడు తల్హా సయీద్ కు ఆయన సన్నిహితుడిగా భావిస్తారు. తన ప్రసంగంలో, నఖ్వి తన పార్టీ కార్యకలాపాలను 26/11 ముంబై దాడులకు బాధ్యత వహించిన నిషేధిత ఉగ్రవాద సంస్థ అజెండాతో స్పష్టంగా అనుసంధానించారు. తమ పూర్వీకుల త్యాగాలు వృథా కావని అన్నారు. భారత్ లో అనేక ఉగ్రదాడులకు సూత్రధారి అయిన హాఫీజ్ సయీద్‌తో ఆయనకు దీర్ఘకాల సంబంధాలున్నట్లు కూడా తెలుస్తోంది. ఈ కార్యక్రమంలో వక్తలు కాశ్మీర్‌ను విముక్తి చేయడానికి బహిరంగంగా ప్రతిజ్ఞ చేశారు. ఇటువంటి బెదిరింపులు పాకిస్థాన్‌లో తీవ్రవాద గ్రూపులకు ఇంకా రాజకీయ, సామాజిక స్థలం లభిస్తోందనే భారతదేశం దీర్ఘకాల వాదనను బలపరుస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది మరణించిన తర్వాత చేపట్టిన భారతదేశం యొక్క ఆపరేషన్ సిందూర్ లో భాగంగా లష్కరే తోయిబా మురిద్‌కె లోని ప్రధాన కార్యాలయం తీవ్రంగా దెబ్బతిన్నది. తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకున్న ఆ ఆపరేషన్ తర్వాత ఎల్ఈటి తిరిగి సమూహంగా మారడానికి ప్రయత్నిస్తోందని నివేదికలు సూచిస్తున్నాయి.


# 51 స్మశాన వాటికలకు నిధులు మంజూరు ఎంపీ పుట్టా

- అభివృద్ధి పనులకే ప్రాధాన్యం.
- జిల్లాలో నేతలందరూ సమన్వయంతో పనిచేస్తున్నాం.
- ఉంగుటూరు నియోజకవర్గంలో ఎంపీ సుడిగాలి పర్యటన.
- 7 గ్రామాల్లో స్మశాన వాటికలకు శంకుస్థాపనలు.




**ఏలూరు, పెన్ సత్తా, ఫిబ్రవరి 06:** ఏలూరు పార్లమెంటు పరిధిలో అభివృద్ధే ధ్యేయంగా పనులు చేసుకుంటూ వెళుతున్నాం అన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఉంగుటూరు నియోజకవర్గంలో శుక్రవారం సుడిగాలి పర్యటన చేసి, స్మశాన వాటికలకు శంకుస్థాపనలు సహా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ ఈ సందర్భంగా కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, నాయకులంతా సమన్వయంతో పనిచేస్తూ సహకరిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, కూటమి ఎంపీ లు దిల్లీలో తరచుగా కేంద్ర మంత్రులను, ప్రధానిని కలిసి కేంద్ర నిధులు తీసుకువచ్చి, పెట్టుబడులు తీసుకువచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తూ ఉంటే రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ ఏ విధంగా ప్రవర్తిస్తుందో ప్రజలు గమనించాలన్నారు. పర్యటనలో భాగంగా ఉంగుటూరు మండలం, ఏ గోకవరం, గొల్లగూడెం, పందిరెడ్డిగూడెం, నీలాద్రిపురం, యద్రమళ్ళ, వెల్లమిల్లి, చింతాయగూడెం, అడవికొలను గ్రామాలలో ఒక్కొక్కటి 20 లక్షల వ్యయంతో నిర్మించే స్మశాన వాటికలకు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, స్థానిక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించిన ఎంపీ, సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.

# కల్తీ నీ కవర్ చేసుకోవడం కోసం కులాల మధ్య చిచ్చు దినకర్




**విశాఖపట్నం, పెన్ సత్తా, ఫిబ్రవరి 06**: రాష్ట్రము లో డబుల్ ఇంజినీ సర్కార్ ఏర్పడిన తర్వాత దేశంలో ఎక్కువగా పెట్టుబడులు లను ఆకర్షంచిన రాష్ట్రముగా ఆంధ్రా గుర్తింపు పొందిందని రాష్ట్ర 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్ అన్నారు. శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఉత్తరాంధ్ర కార్యాలయంలో పత్రికా సమావేశంలో దినకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తప్పులు చేసి అడ్డంగా దొరికిపోయి ప్రశ్నిస్తున్న వారి మీద నెపం వేవ్వడం వైసిపి నాయకులకు అలవాటుగా మారిందన్నారు. హిందువులు మనోభావాలని దెబ్బతీసే విదంగా సనాతన ధర్మాన్ని అవహేళన చేసిన్నటు స్వామివారి లడ్డు ప్రసాదం కల్తీ చేయడం, శ్రీవారి పరకామణిలో స్వామివారి కానుకలు దోపిడీకి గురీ కావడం, ప్రశ్నించిన వారి పైన సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయడం, పత్రికల్లో మాట్లాడడానికి అలవికానటువంటి బూతులు తిట్టడం చేస్తున్నారన్నారు. లడ్డులో నెయ్యి కల్తీ జరలేదు అన్నారు, తరువాత తప్పు ఒప్పకున్నారు. ఇప్పుడు తప్పని సమర్దించు కోవడం వారి దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. హైందవ ధర్మాన్ని ఆచరించే వారి మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడడం, హిందూ దేవాలయాల్లో వాడేటువంటి నెయ్యికి బదులు రసాయనాలు వాడడం ద్వారా వారి ఆరోగ్య పరిస్థితులు దెబ్బతిన్న విధంగా చేయడంతో పాటు, సంతానాన్ని తగ్గించే ప్రయత్నంగ చేశారని అనుమానించవలసి వస్తుందన్నారు. ప్రసాదంలో వాడిన రసాయనలు ఏక్కడ నుండి తెప్పించారు, ఆ రసాయనాలు ప్రసాదంలో కలవడం వల్ల భక్తులు స్వీకరించిన తర్వాత వారికి ఆరోగ్యపరంగా ఉత్పన్న అయ్యేటువంటి ఆరోగ్య సమస్య ల గురించి చర్చ జరగాలి అన్నారు. హైందవ ధర్మాన్ని, ఆచారాలని దేవాలయ కేంద్రాలుగా మంట కలిపారు అన్నారు.

ఒకప్పుడు ఏడు కొండలు కాదు, రెండు కొండలు అని అన్యతస్తులకు కట్టబెట్టే ప్రయత్నం జరిగింది అని అన్నారు. టీటీడీకి భక్తులు సమర్పించిన కానుకలని తిరుపతి కార్పొరేషన్ అభివృద్ధికి వాడుతున్నామని నెపంతో అక్కడ కూడా అవినీతి కి పాల్పడ్డారు అన్నారు. దేవుడు మీద నమ్మకం లేని వ్యక్తులను, నాస్తికులను, అన్య మతస్థుల టీటీడీలో చైర్మన్ గా ఉద్యోగస్తులుగా వేసి టీటీడీ ప్రతిష్టను దెబ్బతీశారు. కలియుగ దైవమైనటువంటి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ని నల్ల రాయి అని సంబోధించిన వారికి చైర్మన్ కట్టబెట్టారు. భూమన, వైవీ సుబ్బారెడ్డి ఇద్దరు చైర్మన్ లు టీటీడీ ని దోపిడి చేసారన్నారు. వాళ్ల ఇద్దరి హయాంలో జరిగిన, చేసిన తప్పులను అపరాధాలను ప్రజలకి అర్థమయ్యేలాగా ఇప్పుడు వివరిస్తున్న సందర్భంలో కులాల, మతాలు మధ్య జగన్ చిచ్చు పెడుతున్నారన్నారు. ప్రాంతలా మధ్య గొడవలు పెట్టాలని చూస్తున్నారు. స్వామివారి దర్శనంనికి వెళ్లే అన్యమతస్తులు డిక్లరేషన్ ఇవ్వవలసి ఉంటుందని కానీ జగన్ మోహన్ రెడ్డి బాధ్యత గల సీఎంగా గతంలో ఆ నిబంధనను పాటించలేదన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం స్వామివారి దర్శనానికి విచ్చేసిన సందర్భంగా డిక్లరేషన్ ఇచ్చారని, అయన కంటే జగన్ మోహన్ రెడ్డి గొప్పవారా అని ప్రశ్నించారు. వారు చేసిన అపరాదాలను బయటికి తీస్తున్న సందర్భంలో వైసీపీ నాయకులు నోటి దురుసుతో ఇష్టం వచ్చినట్లు బూతులు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశాఖపట్నంలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు యువత కి ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ప్రపంచంలో అత్యంత మైనటువంటి కంపెనీలను ఆహ్వానించడంతో పాటు, గూగుల్, కాగ్నిజెంట్ లాంటి సంస్థలను తీసుకురావడం జరిగిందని తెలిపారు. వైసిపి విషపు ఆలోచనలను రాష్ట్ర ప్రజలు అర్థంచేసుకోవాలి అని విజ్ఞప్తి చేసారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, రాష్ట్ర కార్యదర్శి యూత్ సుజాత రాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ దానిష్ పాల్గొన్నారు.

# దేశభక్తి, తీరప్రాంత భద్రత, పర్యావరణ పరి రక్షణ ధ్యేయంగా సైక్లథాన్.

విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్.

**విజయనగరం, పెన్ సత్తా, ఫిబ్రవరి 06:** దేశభక్తి, తీరప్రాంత భద్రత, పర్యావరణ పరి రక్షణ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించుటే ధ్యేయంగా సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్సు (సి.ఐ.ఎస్.ఎఫ్) రెండు బృందాలుగా ఏర్పడి దేశం లోని తీరప్రాంతం వెంబడి సైక్లథాన్ నిర్వహిస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. వీటిలో ఒక బృందం నేడు జిల్లా లోని తీర ప్రాంతంలో ప్రవేసించడంతో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - దేశ భద్రతా బలగాలైన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్సు (సిఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో వందేమాతరం కోస్టల్ సైక్లథాన్-2026 కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. దేశభక్తి, తీరప్రాంత భద్రత, పర్యావరణ పరిరక్షణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించడమే సైక్లథాన్ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.ఎస్.ఎఫ్. సిబ్బంది, అధికార్లు రెండు బృందాలుగా ఏర్పడి జనవరి 28 న పశ్చిమ బెంగాల్, గుజరాత్ లో బయలుదేరాయన్నారు. ఈ రెండు బృందాలు ఫిబ్రవరి 22 న కేరళ రాష్ట్రం లోని కొచ్చిన్ చేరుకోవడంతో సైక్లథాన్ కార్యక్రమం ముగుస్తుందన్నారు. పశ్చిమ బెంగాల్ నుండి బయలుదేరిన సైక్లథాన్ బృందం నేడు భోగాపురం చేరుకోవడంతో వారికి ఘనంగా స్వాగతం పలకడం, ప్రజలతో మమేకం కావడం జరిగిందన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన సిఐఎస్ఎఫ్ బృందంతో భాగస్వాములం కావడం మనందరి బాధ్యత అన్నారు. తీరప్రాంతం గుండా శత్రువులు మన దేశంలోకి ప్రవేసించే అవకాశం ఉన్న కారణంగా దేశ భద్రతకు ఎటువంటి ముప్పు వాటిల్లకుండా కేంద్ర బలగాలకు మెరైన్ మరియు స్థానిక పోలీసులకు సహకరించాల్సిన అవసరం ఈ దేశ పౌరులుగా అందరి పైనా ఉందన్నారు. తీర ప్రాంతంలో ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంచరించినా, అనుమానస్పదంగా ఏమైనా వాహనాలు, పడవలు కనిపించినా వెంటనే సమాచారాన్ని అందించాలన్నారు. ఇటువంటి సమాచాన్ని అందించడంలో మనం నిర్లక్ష్యం వహిస్తే దేశ భద్రతకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. కావున, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులు, అనుమానిత వస్తువులు, వాహనాలు, పడవలు గురించిన సమాచారాన్ని అందించాలని ప్రజలకు, యువతకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు. అనంతరం సిఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ జిల్లా ఎస్పీ కి మెమెంటో అందజేశారు. వందేమాతరం, భారతమాతకు జై, జై భారత్ అన్న నినాదాలతో తీర ప్రాంతమంతా దేశభక్తితో నిండిపోయింది. అనంతరం జెండా ఊపి ఈ సైకిల్ ర్యాలీని భోగాపురంలో జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సైక్లథాన్ లో పాల్గొన్న సి.ఐ.ఎస్.ఎఫ్. సిబ్బంది, అధికారులను స్థానిక ప్రజలు, యువత, విద్యార్థులు, అభినందించి, శుభాకాంక్షలు తెలిపి,






భారత దేశ పతాకాలను ఎగురవేసి తమ దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భోగాపురం సిఐ కే.దుర్గా ప్రసాద్, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, సిఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ ఎ.కే.మహాపాత్ర, ఎస్ఐలు పి.పాపారావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటో కార్మికులు ఈ నెల 12 న జరిగే సమ్మెను జయప్రదం చేయండి




సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి పిలుపు.

**పరవాడ, పెన్ సత్తా, ఫిబ్రవరి 06:** మండల కేంద్రమైన పరవాడలో శుక్రవారం ఫిబ్రవరి 12 ఆటో కార్మికుల సమ్మె బంద్ జయప్రదం చేయాలని ప్రచార నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఆటో కార్మికులకు హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఫిబ్రవరి 12 న ఆటో కార్మికులు సమ్మె, బంద్ నిర్వహిస్తున్నట్లు గనిశెట్టి తెలిపారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ కేంద్ర, ప్రభుత్వం రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 21 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోటార్ వెహికల్ చట్టాన్ని సవరించడానికి గనిశెట్టి తీవ్రంగా వ్యతిరేకించారు. పెంచిన చలానాల చార్జీలు తగ్గించాలన్నారు. ఇన్సూరెన్స్, టోల్గేట్, ఫిట్మెంట్ సర్టిఫికెట్లు ఫీజులు వెంటనే తగ్గించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు వేధించే ప్రభుత్వ విధానాలు మారాలన్నారు. ఫైనాన్సర్ దగ్గర నుండి తీసుకున్న అప్పులు చెల్లించలేక ఆటో కార్మికుల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వాలు చలనాలు పెనాల్టీలు జరమాణాలు పేరుతో కార్మికులను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 12 న జరిగే సమ్మె జయప్రదం చేయాలని కార్మికులకు గనిశెట్టి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు పెంటి బోయిన అప్పలరాజు, బలిరెడ్డి రమేష్, పాలికి రాంబాబు, బి నర్సింగరావు, వి పరదేశ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ కి దమ్ముంటే 11 వ తేదీన అసెంబ్లీకి వచ్చి మాట్లాడు పంచకర్ల

- ట్రాఫిక్ ను జామ్ చేసి, డైవర్షన్ పాలిటిక్స్ మానుకో.
- నీ స్క్రిప్ట్ చదువుతున్నందుకా అంబటిని కాపు టైగర్ అంటున్నావు.



**పెందుర్తి, పెన్ సత్తా, ఫిబ్రవరి 06:** ఒక రాష్ట్రం ముఖ్యమంత్రిని అనకూడని, వినకూడని బూతులు తిట్టిన నీ మాజీ మంత్రి పై చట్టరీత్య చర్యలు తీసుకుంటే దానిని ఏదో అన్యాయం జరిగిపోయిందంటూ గగ్గోలు పెడుతున్న జగన్ మోహన్ రెడ్డి ని చూస్తుంటే జాలేస్తుందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. శుక్రవారం పెందుర్తి లోని తన క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తప్పు చేసిన నీ నాయకుడి మాటలను ఖండించ కుండా, స్వతంత్ర సమరయోధుడు బయటకు వచ్చినట్లుగా అతని ఇంటికి వెళ్లి పరామర్శించి, ఆ సందర్భంగా ఆయన పొగుడుతున్నావంటే ఇది నీ నీచ రాజకీయాల పరాకాష్ట కాదా అని జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు జగన్ న్ని ప్రశ్నించారు. నీ సోషల్ మీడియా ద్వారా, నీ పత్రికల ద్వారా అంబటిని అరెస్టు చేయడం ద్వారా కాపులకు ఏదో అన్యాయం జరిగిపోయింది అంటూ నువ్వు చేస్తున్న రచ్చ చూస్తుంటే ఇంత కంటే దిగజారుడు రాజకీయాలు ఉంటాయా అనిపిస్తుంది అన్నారు. శ్రీవారి లడ్డూల తయారీలో నువ్వు చేసిన పాపాల చిట్టా నివేదికల ద్వారా తేటతెల్ల మైందని, ఏదైనా నువ్వు చేసిన తప్పులు రుజువుతున్నాయి, వాటికి శిక్ష తప్పదు అనే సమయానికి ఏదో ఒక వంకతో ప్రజల్లో అలజడి సృష్టించి పబ్బం గడుపుకోవడం జగన్ రెడ్డి కి అలవాటుగా మారిందని ఆయన విమర్శించారు. ఆఖరికి అయోధ్య రామ మందిరానికి కూడా ఈ కల్తీ నెయ్యి ద్వారా తయారుచేసిన లక్ష లడ్డూలు పంపించారంటే జగన్ మోహన్ రెడ్డి ఎంత పాపానికి ఒడిగట్టాడో అర్థమవుతుందన్నారు. నీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, రాజ్యాంగం మీద గౌరవం ఉంటే ఈనెల 11 వ తేదీన జరిగే అసెంబ్లీ సమావేశాలకు వచ్చి ప్రజా వేదిక పై మాట్లాడాలని, తద్వారా ప్రజలకు నిజా నిజాలు తెలిస్తాయని ఆయన చాలెంజ్ విసిరారు. ఈ సమావేశంలో పెందుర్తి పిఎసిఎస్ చైర్మన్ అయిత సింహాచలం, పెందుర్తి ఏఎంసి వైస్ చైర్మన్ గోరపిల్లి సోమనాయుడు, ఏఎంసీ డైరెక్టర్ ఆర్ఎస్ నాయుడు, నీటి సంఘం అధ్యక్షులు సదరం భీమేష్, వార్డు అధ్యక్షులు సేనాపతి సోమశేఖర్, కంచిపాటి మధు, పెన్నింటి పార్వతి, పెందుర్తి సిహెచ్సి మెంబర్ వరూధిని, జనసేన పార్టీ నాయకులు గొర్లి అప్పారావు, గండ్రడ్డి రమేష్, ఎన్డీఏ మహాకూటమి నాయకులు పాల్గొన్నారు.

## వినతులు స్వీకరించిన ఏమ్మెల్యే విష్ణుకుమార్ రాజు






**విశాఖపట్నం, పెన్ సత్తా, ఫిబ్రవరి 06**: భారతీయ జనతా పార్టీ ఉత్తరాంధ్ర కార్యాలయంలో శుక్రవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సారధ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న జనతా వారధి ప్రజలకు ప్రభుత్వానికి వారధి కార్యక్రమంలో భాగంగా బీజేపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఎంఎంఎన్ పరశు రామ రాజు ఆధ్వర్యంలో ఏమ్మెల్యే పి విష్ణుకుమార్ రాజు, రాష్ట్ర 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్ ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ప్రజలకు ఎంతో కాలంగా పరిష్కారం కాని సమస్యలను అర్జీలను స్వీకరించి, ఈ జనతా వారధి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ జనతా వారధి కార్యాలయంలో ప్రతి శుక్రవారం ఒక ఏమ్మెల్యే అందుబాటులో ఉంటూ ప్రజల నుండి అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఉత్తరాంధ్ర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యాలయంలో జనతా వారధి రాష్ట్ర ఇంచార్జ్ రెడ్డి పావని, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మిడి సుజాత రాజ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిడా. కే సుహాసిని ఆనంద్, జనతా వారధి కార్యక్రమం కో కన్వీనర్ మూల వెంకట్రావుతోపాటు పలువురు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ధర్మవరం పరిసరాల్లో బైక్ దొంగల ఆటకట్టు.

- ఇద్దరు అరెస్ట్,12 బైకులు స్వాధీనం.
- వరుస బైక్ దొంగతనాలకు పాల్పడిన ఇద్దరు నిందితులు అరెస్ట్.
- బైక్ దొంగల గ్యాంగ్ పై పోలీసుల ఉక్కుపాదం.
- మార్కెట్ యార్డ్ వద్ద బైక్ దొంగలు అరెస్ట్.
- నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై కఠిన చర్యలు.
- తక్కువ ధర బైకులు కొనొద్దు పోలీసులు హెచ్చరిక.
- డీఎస్పీ హేమంత్ కుమార్ వెల్లడి





**ధర్మవరం, పెన్ సత్తా, ఫిబ్రవరి 06:** పట్టణం పరిసర ప్రాంతాల్లో వరుసగా బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను టూ టౌన్ పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుండి 12 బైకులను స్వాధీనం చేసుకున్నారు. మీడియా సమావేశంలో దొంగతనాల వివరాలు డీఎస్పీ హేమంత్ కుమార్ తెలిపారు. డీఎస్పీ హేమంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మవరం టూ టౌన్ సీఐ రెడ్డప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలో ధర్మవరం మార్కెట్ యార్డ్ సమీపంలో నిందితులను అరెస్టు చేసి 12 దొంగ బైకులను రికవరీ చేసినట్లు తెలిపారు. అరెస్టయిన నిందితులు ధర్మవరం ఇందిరానగర్‌కు చెందిన సాకే మల్లికార్జున (50), ముదిగుబ్బ ఓల్డ్ టౌన్‌కు చెందిన మద్దినేని నాగరాజు (44)గా గుర్తించారు. వీరి పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించిన ప్రధాన నిందితుడు ఏ1 అనంతబాబు పరారీలో ఉన్నాడని, అతడిని త్వరలోనే అరెస్టు చేస్తామని డీఎస్పీ తెలిపారు. అలాగే నెంబర్ ప్లేట్ లేని వాహనాల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తక్కువ ధరకు బైకులు కొనుగోలు చేస్తే అవి దొంగలించిన వాహనాలైతే, కొనుగోలుదారుని కూడా నిందితుడిగా చేర్చే అవకాశం ఉందని సూచించారు.

## అనుబంధ విభాగాల కమిటీ సమావేశంలో పయిల



**అడ్డురోడ్, పెన్ సత్తా, ఫిబ్రవరి 06:** పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు, పాయకరావుపేట నియోజకవర్గ సమన్వయకర్త కంబాల జోగులు ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాల కమిటీలు నియామకం కొరకు సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా అనకాపల్లి జిల్లా పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే శోభా హైమావతి, పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు పయిల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎస్ఏఎన్ మధువర్మ, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూకాంబికను దర్శించుకున్న తిరుపతి దేవస్థానం డైరెక్టర్





**అనకాపల్లి, పెన్ సత్తా, ఫిబ్రవరి 06:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు, అనకాపల్ల గవరపాలెంలో వెలిసిన నూకాంబిక అమ్మవారిని దేవస్థానంలో శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్ వైద్యం శాంతా రామ్ దంపతులు దర్శించుకున్నారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించి పూజలు నిర్వహించి, చిత్రపటం ప్రసాదం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యళ్ళశ్రీధర్,(ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్, పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు,కాండ్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి, యర్రవరపు సంతోష్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ బాంబే మాజీ అధికారిణి వద్ద 4.62 కోట్లు దోచేసిన కేటుగాళ్లు



- సీబీఐ అధికారి పేరిట వీడియో కాల్‌తో బెదిరింపు.
- రిటైర్మెంట్ డబ్బులు, ఎఫ్‌డీలన్నీ బదిలీ.
- ముంబై పోలీసుల చేతికి ఇద్దరు నిందితులు.

**బాబాయి:** దేశంలో చాపకింద నీరులా విస్తరిస్తున్న 'డిజిటల్ అరెస్ట్' ముఠా మరో ఘోరానికి ఒడిగట్టింది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) బాంబేలో మెడికల్ ఆఫీసర్‌గా పనిచేసి రిటైర్ అయిన 74 ఏళ్ల వృద్ధురాలిని బెదిరించి, ఏకంగా రూ. 4.62 కోట్లు కాజేశారు. ఈ భారీ స్కామ్‌లో సహకరించిన నరేంద్ర సిన్హా, గుంజన్ దేవ్‌కుమార్ అనే ఇద్దరు వ్యక్తులను ముంబై సైబర్ పోలీసులు తాజాగా అరెస్ట్ చేశారు. బాధితురాలికి తొలుత టెలికాం శాఖ అధికారిగా ఒకరు కాల్ చేశారు. ఆ తర్వాత ఐపీఎస్ అధికారిగా నటించిన మరో వ్యక్తి వీడియో కాల్‌లో ప్రత్యక్షమై, ఆమె ఆధార్ కార్డు మనీలాండరింగ్‌కు వాడారని, సుమారు రూ. 6 కోట్ల అక్రమ లావాదేవీలు జరిగాయని భయపెట్టారు. సీబీఐ కేసు నమోదు చేసిందని, అరెస్ట్ కాకుండా ఉండాలంటే వెంటనే విచారణకు సహకరించాలని నమ్మించారు. ఈ ఒత్తిడితో ఆమె తన జీవితకాల కష్టార్జితమైన ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లను రద్దు చేసి మరీ అక్టోబర్ 2025 నుంచి జనవరి 2026 మధ్య నిందితులు చెప్పిన ఖాతాలకు సొమ్మును బదిలీ చేశారు. డబ్బు పోయాక మోసపోయానని గ్రహించిన బాధితురాలు పోలీసులను ఆశ్రయించడంతో అసలు విషయం బయటపడింది. నిందితులు విదేశాల్లో ఉండి ఆపరేట్ చేస్తున్నప్పటికీ, వారికి బ్యాంక్ ఖాతాలు సమకూర్చిన స్థానిక వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. సిన్హా, దినేష్‌చంద్ర అనే ఈ నిందితులు కమీషన్ కోసం దొంగ బ్యాంక్ ఖాతాలు తెరిచి, బాధితుల నుంచి వచ్చే డబ్బును విత్ డ్రా చేసి అసలు ముఠాకు అందించేవారు. అధికారులు ఎవరూ వాట్సాప్ లేదా వీడియో కాల్స్ ద్వారా అరెస్ట్ చేస్తామని బెదిరించరని, 'డిజిటల్ అరెస్ట్' అనే పదం భారత చట్టాల్లో లేదని పోలీసులు మరోసారి స్పష్టం చేస్తున్నారు. ఎవరైనా ఇలాంటి బెదిరింపులకు పాల్పడితే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు.

# నూకాంబిక అమ్మవారి మాల ధారణ మహోత్సవాలు

**అనకాపల్లి, పెన్ సత్తా, నవంబర్ 06:** నూకంబిక అమ్మవారి మాల ధారాల సంఘం వ్యవస్థాపకులు పొలిమేర శ్రీను ఆధ్వర్యంలో నూకాంబిక అమ్మవారి మాల ధారణ మహోత్సవాలు ఆలయ మండపంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నూకంబిక మాల ధారల గురు స్వామి మొదట మాలలు ధరించారు. మాజీ మంత్రి, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ సమక్షంలో మాలధారణ కార్యక్రమం జరిగింది. సంఘ సేవకులు కాండ్రేగుల శ్రీరామ్ ఆర్థిక సహకారంతో గ్రామ రక్షణ కొరకై కోటమీది నుండి ఏడుగురు అక్క చెల్లెలు తమ్ముడు పోతురాజు తో రథం పై వస్తున్న నూకాలమ్మ భారీ సెట్ ను మాజీ మంత్రి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. అర్ధ మండల దీక్ష 21 రోజు మాల వేసుకునే భక్తులు ఈ నెల 25 న గురువారం మాల వేసుకోవడం జరుగుతుందని, నవరాత్రుల దీక్ష తొమ్మిది రోజులు మాల వేసుకునే భక్తులు వచ్చేనెల 10 మంగళవారం మాల వేసుకోవడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. వచ్చేనెల 14 వ తారీఖున మంగళవారం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన, అంగరంగ వైభవంగా అమ్మవారి ఉత్సవమూర్తితో పలు సంస్కృతి కార్యక్రమాలతో ఊరేగింపు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. దేవస్థానం చైర్మన్ పీల నాగ శ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యళ్ళ శ్రీధర్, ఆలయ ధర్మకర్తలు, సూరిశెట్టి శ్రీను, బుద్ధరాజు, మల్లగణేష్, కొలపర్తి శ్రీను, బుద్ధచిన్ని, సూరిశెట్టి హృదయ్, అక్షయ్ పవన్ రాజు భువన్, సిండికేట్ మాతలు, తదితరులు పాల్గొన్నారు.





# హైదరాబాద్ అభివృద్ధికి రెండేళ్లలో 20 వేల కోట్లు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**పెన్ సత్తా, నవంబర్ 06:** హైదరాబాదు నగరాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల వ్యవధిలోనే 20వేల కోట్లు కేటాయించాం, ఇందులో అనేక పనులు పూర్తికాగా మరికొన్ని పనులు ప్రగతిలో ఉన్నాయని, ఈ తరహాలో హైదరాబాదు నగర అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. శుక్రవారం హైటెక్స్ లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

జిహెచ్ఎంసి పరిధిలో 1950.52 కోట్లు, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి(హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు) పరిధిలో 12,500 కోట్లు, హెచ్ఎండిఏ పరిధిలో 4,3365 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. హైదరాబాదు నగరం పెట్టుబడులు, ప్రతిభ, జీవన ప్రమాణాల్లో నాణ్యత విషయంలో దేశంలోని నగరాలతోనే మాత్రమే కాదు ప్రపంచంలోని అగ్ర నగరాలతో హైదరాబాద్ మహానగరం పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. హైదరాబాద్ మహానగరం చుట్టుపక్కల ఉన్న 27 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం ఓ చారిత్రాత్మక నిర్ణయమని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ఈ గొప్ప నిర్ణయం ద్వారా నగరంలోని పౌరులకు ఒకే విధమైన పౌర సేవలు, సమగ్ర ప్రణాళిక, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఒకే అభివృద్ధి దృక్పథం సాధ్యం అయ్యాయి అన్నారు.

ఈ రోజు హైదరాబాద్ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, పెట్టుబడులకు అనుకూలమైన నగరాలలో ఒకటిగా నిలుస్తోంది. ఇది యాదృచ్ఛికంగా జరిగినది కాదు. దశాబ్దాల పాటు సాగిన సంస్థాగత నిర్మాణం, ప్రజాస్వామ్య పాలన, మరియు సమగ్ర అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం నిబద్ధత ఫలితమే ఇది అన్నారు.

ఈ రోజు మన అభివృద్ధి గతంలోని దూరదృష్టి గల నాయకత్వం వేసిన బలమైన పునాదులపై నిలబడి ఉంది, ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకత, బాధ్యతాయుత పాలన, ప్రజాకేంద్రిత పాలనపై పెట్టిన దృష్టి ఈ పునాదులను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు.

నగరాభివృద్ధి అనేది న్యాయమైనది, సమతుల్యమైనది, అందరికీ అందుబాటులో ఉండాలనే మా నమ్మకాన్ని మున్సిపాలిటీల విలీనం ప్రతిబింబిస్తుంది అన్నారు. ప్రజలు ఎక్కడ నివసిస్తున్నారనే అంశంతో సంబంధం లేకుండా ఈ రోజు హైదరాబాద్‌ను విడివిడిగా ఉన్న సంపన్న ప్రాంతాల సమాహారంగా కాదు, ఒకటిగా అనుసంధానమైన, సమగ్రంగా అభివృద్ధి చెందుతున్న మహానగరంగా తీర్చిదిద్దుతున్నాం అని వివరించారు.

హైదరాబాద్ సిటీ ఇన్నోవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫార్మేటివ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం ( హెచ్- సిఐటిఐ) కింద, ?7,032 కోట్లకు పైగా పెట్టుబడితో 45 ప్రధాన ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు మరియు 10 రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను అమలు చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం వివరించారు.

ఈ అభివృద్ధి నగరమంతటా సమతుల్యంగా సాగుతోంది అన్నారు.

హైదరాబాద్‌లో కేబీఆర్ పార్క్ పరిసరాల్లోని ప్రాజెక్టులు ట్రాఫిక్ రద్దీని రూ. 1090 కోట్లు వెచ్చించి నియంత్రణ పనులు చేపడుతున్నామని తెలిపారు.

పడమటి కారిడార్‌లో ఐఐఐటి మరియు ఖాజాగూడ వద్ద రూ.837 కోట్లతో మల్టీలెవల్ ఫ్లైఓవర్లు నాలెడ్జ్ ఎకానమీకి తోడ్పడుతున్నాయి, మరో 70 కోట్లతో వెస్ట్రన్ సిటీలో ప్రధాన రోడ్ల విస్తరణ పనులు జరుగుతున్నాయని తెలిపారు.

ఉత్తర భాగంలో ఆర్మీ ఆర్డినెన్స్ సెంటర్ సమీపంలోని ప్రత్యామ్నాయ రహదారి నెట్‌వర్క్‌లు ఏళ్లనాటి ట్రాఫిక్ సమస్యలను నివారించేందుకు రూ.960 కోట్లతో పనులు చేపట్టినట్టు వివరించారు.

తూర్పు హైదరాబాద్‌లో టీకేఆర్ కాలేజ్, గాయత్రి నగర్, మండమల్లమ్మ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్లు కనెక్టివిటీని మెరుగుపరిచేందుకు రూ 416 కోట్లతో పనులు చేపట్టినట్టు తెలిపారు.

దక్షిణ భాగంలో, వేగంగా విస్తరిస్తున్న పట్టణాభివృద్ధికి రోడ్డు విస్తరణ ప్రాజెక్టులను రూ .863 కోట్లతో చేపట్టినట్టు వివరించారు.

ఇది నగరమంతటా జరుగుతున్న సమిష్టి ప్రయత్నం. ఏ ప్రాంతాన్నీ నిర్లక్ష్యం చేయడం లేదు. ఏ సముదాయాన్నీ మరిచిపోవడం లేదు అని తెలిపారు.

ఈ పెట్టుబడులు ప్రయాణ సమయాన్ని తగ్గిస్తున్నాయి, లాజిస్టిక్స్‌ను మెరుగుపరుస్తున్నాయి, ఆర్థిక కార్యకలాపాలను బలోపేతం చేస్తున్నాయి, భూవిలువలను పెంచుతున్నాయి. అంతకన్నా ముఖ్యంగా విద్యార్థులు, కార్మికులు, వ్యాపారవేత్తలు, కుటుంబాలు వంటి సాధారణ ప్రజల రోజువారీ జీవితాన్ని మెరుగుపరుస్తున్నాయి అన్నారు.

తెలంగాణ రైజింగ్ విజన్ 2047 కింద, క్యూర్ - ప్యూర్ - రేర్ వ్యూహం రాష్ట్ర అభివృద్ధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీని కేంద్రంగా ఉంచుతోందనీ తెలిపారు.

ఆర్థిక వృద్ధి సామాజిక న్యాయం, సమాన అవకాశాలతో పాటు సాగాలన్న ప్రజా ప్రభుత్వం దీర్ఘకాలిక విశ్వాసానికి ఇది ప్రతిబింబం అన్నారు.

హైదరాబాద్ తెలంగాణకు ఉపాధి, ఆవిష్కరణలు, గ్లోబల్ పెట్టుబడుల ప్రధాన ఇంజిన్‌గా కొనసాగుతుంది, అదే సమయంలో అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా చూస్తుంది అని భరోసా ఇచ్చారు.

అయితే, మౌలిక సదుపాయాలే గొప్ప నగరాన్ని నిర్మించవు, ప్రజలతో ముఖ్యంగా అత్యంత బలహీన వర్గాలతో నగరం ఎలా వ్యవహరిస్తుందన్నదే దాని గొప్పతనానికి ప్రమాణం అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.

అందుకే 2047 వరకు దృష్టిలో ఉంచుకుని, వరదల భద్రత, వాతావరణ అనుకూలత కోసం ప్రత్యేకంగా లోతట్టు, వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగపడేల సమగ్ర స్టార్మ్ వాటర్ మాస్టర్ ప్లాన్‌ను సిద్ధం చేస్తున్నాం అన్నారు.

అలాగే, యు.ఎం.టి.ఏ ద్వారా సమగ్ర స్పేషియల్ మాస్టర్ ప్లాన్, బ్లూ-గ్రీన్ మాస్టర్ ప్లాన్, మరియు సమగ్ర మొబిలిటీ ప్లాన్‌లను అభివృద్ధి చేస్తున్నాం, అభివృద్ధి క్రమబద్ధంగా, పర్యావరణ బాధ్యతతో, అందుబాటులో ఉండేలా చేయడానికి.ఈ చర్యలు దీర్ఘకాలిక ప్రణాళికలు, సంస్థాగత బలోపేతం, స్థిరమైన అభివృద్ధిపై మా ప్రభుత్వ నిబద్ధతను చాటుతున్నాయి అని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు.

గ్రీన్ బిల్డింగ్స్ బాధ్యతాయుత అభివృద్ధి, ఉత్తమ పట్టణ రూపకల్పనను మేము ప్రోత్సహిస్తున్నాం. వృద్ధి స్థిరంగా ఉండాలి. అభివృద్ధి నైతికంగా ఉండాలి. పురోగతి మానవీయంగా ఉండాలి అనీ డిప్యూటీ సీఎం అన్నారు.

ఈ రోజు హైదరాబాద్ ఇతర భారతీయ నగరాలతో మాత్రమే కాదు పెట్టుబడులు, ప్రతిభ, జీవన నాణ్యత కోసం ప్రపంచంలోని అగ్ర నగరాలతో పోటీపడుతోంది అన్నారు.

ఈ పోటీలో విజయం సాధించాలంటే మూలధనం, సాంకేతికతతో పాటు ప్రజాసంస్థలపై నమ్మకం, సామాజిక సౌహార్దం, రాజకీయ స్థిరత్వం కూడా అవసరం, అదంతా అందించడానికి మా ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

# అండర్-19 ప్రపంచ కప్ విజేత గా యంగ్ ఇండియా




స్పోర్ట్స్ డెస్క్: అండర్-19 ప్రపంచ కప్ -2026 లో యువ భారత్ చరిత్ర సృష్టించింది. శుక్రవారం జరిగిన తుది పోరులో ఇంగ్లాండ్ జట్టును టీమిండియా చిత్తుగా ఓడించి, విశ్వ విజేతగా నిలిచింది. ఫైనల్‌లో భారత జట్టు 100 పరుగుల తేడాతో ఇంగ్లీష్ జట్టును ఓడించింది. దీంతో ఆరోసారి ప్రపంచ కప్ ను యంగ్ ఇండియా ముద్దాడింది. హరారే వేదికగా జరిగిన ఈ టైటిల్ పోరులో భారత్ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. 14 ఏళ్ల చిచ్చర పిడుగు వైభవ్ సూర్యవంశీ 175 విధ్వంసకరమైన బ్యాటింగ్ చేసి భారత్ విశ్వవిజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ ప్రారంభలో టాస్ గెలిచిన భారత్ మొదట బ్యాటింగ్ చేసింది. యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఈ టోర్నీ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయే ఇన్నింగ్స్ ఆడాడు. 14 ఏళ్ల ఈ చిచ్చర పిడుగు తన బ్యాటింగ్ తో విధ్వంసం సృష్టించాడు. కేవలం 80 బంతుల్లో 175 పరుగులు (15 ఫోర్లు, 15 సిక్సర్లు) చేసి ఫైనల్ మ్యాచ్ చరిత్ర లోనే అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ప్లేయర్ గా నిలిచాడు. అతడితో పాటు కెప్టెన్ ఆయుష్ మాత్రే(53), అభిజ్ఞాన్ కుందు(40), కాన్షిక్ చౌహాన్ (37), త్రివేది(32), విహాన్ మల్హోత్ర(30) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో జేమ్స్ మింటో 3 , సెబాస్టియన్ మోర్గాన్, అలెక్స్ గ్రీన్ తలా రెండు వికెట్లు సాధించారు. అనంతరం 412 పరుగుల భారీ లక్ష్య చేధించేందుకు బరిలోకి దిగిన ఇంగ్లాండ్ 40.2 ఓవర్లలో 311 పరుగులకు ఆలౌటైంది. కాలేబ్ ఫాల్కనర్ చేసిన సెంచరీ వృథా అయింది. ఓవైపు క్రమం తప్పకుండా వికెట్లు పడుతున్నప్పటికి ఫాల్కనర్ మాత్రం తన ప్రయత్నం ఆపలేదు. ఫాల్కనర్ బంతుల్లో 115 పరుగులు చేసి చివరి వికెట్‌గా వెనుదిరిగాడు. అతడి కంటే ముందు ఓపెనర్ బెన్ డాకిన్స్ (66), థామస్ రెవ్(31) తమ వంతు ప్రయత్నం చేశారు. మిగితా బ్యాటర్లు మొత్తం దారుణంగా విఫలమయ్యారు. ఒకానొక దశలో 171/3 తో జోరు మీద ఉన్న ఇంగ్లాండ్... కాసేపటికే 177/7 తో కష్టాల్లో పడింది. ఈ క్రమంలో ఫాల్కనర్ వచ్చి వీరచితంగా పోరాడు. జేమ్స్ మింటో, ఫాల్కనర్ 8 వ వికెట్ కు 92 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. వీరి భాగస్వామ్యాన్ని అంబరీష్ విడగొట్టాడు. 269 పరుగుల వద్ద మింటోను అంబరీష్ పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత భారత్ విజయం లాంఛన మైంది. ఇక భారత బౌలర్లలో ఆర్ఎస్ అంబరీష్ 3, కాన్షిక్ చౌహాన్, దీపేష్ దేవేంద్రన్ తలా రెండు వికెట్లు సాధించారు. ఫైనల్లో భారీ సెంచరీతో చెలరేగిన వైభవ్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచాడు.

# అండర్-19 ప్రపంచ కప్ ఫైనల్‌లో వైభవ్ అరుదైన రికార్డ్

ఐసీసీ అండర్-19 ప్రపంచ కప్-2026 లో చరిత్రల సృష్టి కర్త, భారత యువ హిట్టర్ వైభవ్ సూర్యవంశీ సరికొత్త చరిత్ర సృష్టించాడు. మరో ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మెగా టోర్నమెంట్లో ఇప్పటివరకు ఏ ఆటగాడికీ సాధ్యం కాని అరుదైన ఘనత సాధించాడు వైభవ్. ఐపీఎల్, యూత్ వన్డేల్లో అతిపిన్న వయసు లోనే అత్యంత వేగవంత మైన సెంచరీలు నమోదు చేసిన వైభవ్, ప్రస్తుతం అండర్-19 వరల్డ్ కప్ టోర్నీలో బిజీగా ఉన్నాడు. శుక్రవారం టైటిల్ పోరులో ఇంగ్లాండ్‌తో తలపడుతున్న ఆయుష్ మాత్రే బృందం హరారే వేదికగా టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లలో ఆరోన్ జార్జ్ 9 పరుగులకే పెవిలియన్ చేరాడు. 14 ఏళ్ల సూర్యవంశీ కాసేపు ఇంగ్లీష్ బౌలర్ల పై దయచూపి, ఆ తర్వాత దండయాత్ర చేశాడు. అది మాములు దండయాత్ర కాదు దయలేని దండయాత్ర అన్నట్లు సాగింది అతడి బ్యాటింగ్. ఫలితంగా తొలి 32 బంతుల్లో అర్ధ శతకం, 55 బంతుల్లో సెంచరీ మార్కును అందుకున్నాడీ చిచ్చర పిడుగు. ఆ తర్వాత టాప్ గేర్ లోకి వెళ్లి సునామీ సృష్టించాడు. ఈ క్రమంలో 71 బంతుల్లోనే 150 పరుగులు పూర్తి చేశాడు వైభవ్. ఒకానొద దశలో డబుల్ సెంచరీ చేస్తాడని అంతా భావించారు. కానీ 80 బంతుల్లో 175 పరుగులు చేసి మానీ లమ్స్ డెన్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ థామస్ రెవ్ కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. దీంతో ఇంగ్లీష్ బౌలర్లు ఊపిరి పీల్చుకున్నారు. వైభవ్ క్రీజులో ఉన్నంతసేపు ఇంగ్లాండ్ బౌలర్లకు తలలు పటుకునేలా పట్టపగలే చుక్కలు చూపించాడు. సూర్యవంశీ గ్రౌండ్ లోని ప్లేయర్లనే కాకుండ, గ్రౌండ్ బయట కుర్చీల్లో కూర్చున్న ఇంగ్లాడ్ కోచ్ లకు కూడా దడ పుట్టిస్తూ బౌండరీ లైన్ వద్దకు తీసుకు వచ్చాడు. వైభవ్ 175 పరుగుల్లో 15 ఫోర్లు, 15 సిక్సర్ల ఉన్నాయంటే అతడు ఏ రేంజ్‌లో విధ్వంసం సృష్టించాడో అర్థం చేసుకోవచ్చు. ఈ తుదిపోరులో ప్రారంభంలో ఐదు సిక్సర్లు బాదిన సూర్యవంశీ ఈ ఎడిషన్‌లో ఇరవై సిక్స్‌లు పూర్తి చేసుకున్నాడు. తద్వారా అండర్-19 వరల్డ్‌కప్ టోర్నీలో అత్యధిక సిక్సర్లు బాదిన క్రికెటర్‌గా ఈ లెఫ్ట్‌హ్యాండర్ బ్యాటర్ చరిత్రకెక్కాడు. అండర్-19 వరల్డ్ కప్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన క్రికెటర్లు వైభవ్ సూర్యవంశీ - 33 (2026), డెవాల్డ్ బ్రెవిస్ - 18 (2022), ఫిన్ అలెన్ - 18 (2016, 2018), జాక్ బర్న్‌హామ్ - 15 (2016), మైకేల్ హిల్ - 14 (2008), నికోలస్ పూరన్ - 14 (2014). అండర్-19 ప్రపంచ కప్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టినవాళ్లు: వైభవ్ సూర్యవంశీ (భారత్) - ఇంగ్లాండ్-2026 పై 15 సిక్స్ లు, మైఖేల్ హిల్ (ఆస్ట్రేలియా)- నమీబియా-2008 పై 12 సిక్సు లు, క్రెయిగ్ సిమ్మన్స్ (ఆస్ట్రేలియా)- కెన్యా- 2002 పై 11సిక్స్ లు వున్నారు. వైభవ్ సూర్యవంశీ గతంలో తన పేరిట(14 సిక్సర్లు) ఉన్న ఈ రికార్డును తాజాగా తనే బ్రేక్ చేశాడు. ఇదే టోర్నీలో దుబాయ్‌లో యూఏఈ జట్టు పై 14 సిక్సర్ల బాదాడు. తాజాగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న తుదిపోరులో 15 సిక్సర్లు కొట్టాడు.






## సొగసైన చీర ఫోటోషూట్ లో బాంధవి శ్రీధర్ స్టన్స్

# సాయిపల్లవిని ఇబ్బందిపెట్టిన దురంధర్?



దక్షిణాదిన ఎదురేలేని స్టార్ గా వెలిగిపోతోంది సాయిపల్లవి. వరుసగా బ్లాక్ బస్టర్ హిట్స్ లో నటిస్తోంది. అసలు జయాపజయాలతో పని లేని నటిగా వరుస అవకాశాలు అందుకుంటోంది. తనదైన నటన, అద్భుత డ్యాన్సింగ్ స్కిల్‌తో ఇప్పటికే పరిశ్రమలోకి వేవ్స్ పంపిన సాయిపల్లవి ఇటీవల వరుసగా పాన్ ఇండియన్ సినిమాల్లో అవకాశాలు అందుకుంటోంది. ముఖ్యంగా నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న -రామాయణం-లో సీతాదేవి పాత్రలో అవకాశం అందుకుంది ఈ భామ. ఈ చిత్రంలో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా నటిస్తున్నారు. దీంతో పాటు మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ సరసన నటించిన రొమాంటిక్ డ్రామా -మేరే రహో- విడుదలకు సిద్ధమైంది. సాయిపల్లవి మరోసారి క్లాసిక్ మూవీతో ఫ్యాన్స్ ని అలరించనుంది. అయితే సాయిపల్లవి సినిమాకి -దురంధర్- బిగ్ బ్రేక్స్ వేసాడని గుసగుస వినిపిస్తోంది. నిజానికి -మేరే రహే- చిత్రాన్ని గత ఏడాది డిసెంబర్ 12న విడుదల చేయాలని ప్లాన్ చేసారు. కానీ అనూహ్యంగా వాయిదా పడింది. దీనికి కారణం రణ్‌వీర్ సింగ్ నటించిన -దురంధర్- అద్భుతంగా ఆడుతుండటమే. ఈ చిత్రం విడుదలై కొన్ని వారాల పాటు అద్భుత వసూళ్లను సాధించిన సంగతి తెలిసిందే. అదే సమయంలో కార్తీక్ ఆర్యన్ రొమాంటిక్ కామెడీ కూడా విడుదలైంది. దీంతో ఇది సరైన సమయం కాదని భావించి అమీర్ ఖాన్ బృందం ఈ చిత్రాన్ని తరవాత విడుదల చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రం ఇప్పుడు 2026 వేసవిలో విడుదల కానుంది. పరిశ్రమలోని ప్రముఖులు జూలై రిలీజ్ సరైన ఆలోచన అని సూచిస్తున్నారు. -మేరే రహో- మూవీ చిత్రీకరణ సహా పోస్ట్ ప్రొడక్షన్ పూర్తయింది. ఏప్రిల్ 2025 నాటికి టాకీ చిత్రీకరణ ముగిసింది. ఈ ప్రాజెక్ట్ మార్కెటింగ్ బాధ్యతలను స్వయంగా ఆమిర్ ఖాన్ చూసుకుంటున్నారు. ట్రేడ్ ప్రకారం.. రిలీజ్ తేదీని వాయిదా వేయడం వెనక అమీర్ కీలక పాత్ర పోషించారు. డిసెంబర్ చాలా ఒత్తిడితో కూడిన సమయం. దురంధర్ అద్భుతంగా ఆడుతోంది. కార్తీక్ సినిమా కూడా వచ్చింది. అందుకే దీనిని వాయిదా వేసారని తెలుస్తోంది. -మేరే రహో- వంటి కంటెంట్ ఆధారిత ప్రేమథా చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆ రెండిటితో పోటీపడి బలమైన స్థానం సంపాదించుకోవడం కష్టమని ఆ అంతర్గత వ్యక్తి పేర్కొన్నారు. అందుకే జూలై సరైన సమయం అని నిర్ణయించినట్టు తెలిసింది. ఈ సినిమాకి ఎక్కువ స్క్రీన్లు అవసరమని కూడా అమీర్ భావిస్తున్నారట. సాయి పల్లవి- జునైద్ ఖాన్ నటించిన ఈ చిత్రం 2016 థాయ్ రొమాన్స్ -వన్ డే- చిత్రానికి హిందీ రీమేక్. ఈ చిత్రానికి సునీల్ పాండే దర్శకత్వం వహించారు. ఇది సాయి పల్లవికి ఒక కీలక మైలురాయి. మేరే రహో అధికారిక విడుదల తేదీ ఇంకా ప్రకటించలేదు.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com